# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం1, నవంబర్, 2022 16 పేజీలు


## గిరిజనుల సమస్యలు పరిష్కరించాలి



అధికారులను ఆదేశించిన పీవో

8లో..

# అడవి తల్లిపై గొడ్డలి వేటు



2 లో..

- కాపాడే వారి కనుసన్నల్లోనే గొడ్డలి కాటు
- అంతరించి పోతున్న అటవీ సంపద
- అటవీ భూములకు రక్షణ కరువయిందా?
- 100మంది అటవీ భూములు నరుకుతూ పోడు చేస్తున్నారనే సమాచారం

మల్హర్‌రావు, ప్రభాతవార్త

అడవి తల్లిపై గొడ్డలి వేటు కొనసాగుతూనే ఉంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్‌రావు మండలంలో అటవీ భూములకు రక్షణ కొరవడింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఓవైపు అడవులను కాపాడాలని సంకల్పిస్తుంటే మరో పక్క కొంతమంది అటవీ శాఖ అధికారుల నిర్లక్ష్యం మూలంగా వారి కనుసన్నల్లోనే పోడు భూముల పేరిట నూతనంగా అడవులను నరుకుతూ అడవిపై గొడ్డలి కాటు వేస్తూ వృక్షాలను నరికి వేస్తున్నారు.



## మార్మోగిన ఓంకారనాదం



2 లో..

- అన్ని రహదారులు శైవ క్షేత్రాలకు
- కార్తీక తొలి సోమవారం ఆలయాలు కిటకిట

సోమవారం మండలంలోని శివాలయాలన్ని ఓంకార నాదంతో మారమోగాయి. కార్తీకమాసం సోమవారం శివునికి అత్యంత ప్రీతికరమైన రోజు కావడంతో శివాలయాన్ని భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారు జాము నుండే శివాలయాలకు భక్తులు పెద్ద సంఖ్యలో పోటెత్తారు. శివాలయం వద్ద వమిళలు వేకవజాము నుంచే భక్తి శ్రద్ధలతో కార్తీక దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## జఫర్‌గడ్ పెద్దచెరువుకు మహర్ధశ



సందర్శించిన రాష్ట్రనీటిపారుదల శాఖ అధికారులు

16లో..

## ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి



16లో.. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి

జిల్లాలోని ప్రజలు వివిధ సమస్యలపై సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.

## పడకేసిన పశువైద్యం!



2లో..

- శిథిలావస్థకు చేరిన పశుల ఆసుపత్రి భవనం
- వ్యాధులతో మృత్యువాత పడుతున్న పశువులు
- వ్యాధుల నివారణ మందులు తాడ్వాయికి రావడం లేదు
- వైద్యులు, సిబ్బంది నియామకం లేక 10 ఏండ్లు
- 8జీపీలకు కాటాపురం పశువైద్యశాలే పెద్ద దిక్కు

తాడ్వాయి, ప్రభాతవార్త: ఏజెన్సీ ప్రాంతమైన మండలంలోని కాటాపురం క్లస్టర్‌లో పశువైద్యం పడకేసిందని ఆరోపణలు వస్తున్నాయి.

# అడవి తల్లిపై గొడ్డలి వేటు

(మొదటి పేజీ తరువాయి..)

ఇందుకు నిదర్శనమే మండలంలోని రుద్రారం గ్రామ సమీపంలో కాటారం మండలంలోని దేవరాంపల్లి, శంకరాంపల్లి గ్రామాలకు చెందిన సుమారు 100మంది అటవీ భూములు నరుకుతూ అక్రమంగా పోడు చేస్తున్నారనే సమాచారం కొయ్యూరు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందిన కానీ పట్టించుకునే నాథుడు కరువయ్యాడు. చిట్ట చివరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా స్థాయి అధికారులకు సమాచారం అందడంతో ఎట్టకేలకు ఇరవై మందిపై నామ మాత్రంగా కేసులు పెట్టి చేతులు దులుపుకున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. అటవీ భూముల అమ్మకానికి మాముళ్ల మత్తులో పడి ఫారెస్టు అధికారులే అక్రమార్కులకు కట్టబెడుతూ సోమ్ము చేసుకుంటున్నారనే అనుమానాలను స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. దీంతో మండలంలో దట్టమైన అడవి పూర్తిగా అంతరించి పోయే ప్రమాదం ఉందని పలువురు ప్రకృతి ప్రేమికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా ప్రభుత్వం పోడు సాగుదారులకు హక్కు పత్రాలు కల్పిస్తామనే హామీ ఇచ్చి పోడు సాగుదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఇదే అదునుగా పోడు సాగుదారులతో పాటు అనేకమంది అనర్హులు, స్థానికేతరలు సైతం ఇబ్బడిముబ్బడిగా దరఖాస్తులు పెట్టుకున్నారు. దరఖాస్తు చేసిన వాటిని పరిశీలించకుండా అధికారులు, ఎఫ్ఆర్సీ కమిటీల సభ్యులు, ఫారెస్టు అధికారులు పత్రాలను పరివీలించకుండానే అనర్హుల పేర్లు కోకొల్లలుగా వచ్చాయని పలువురు అర్హులైన పోడు రైతులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఫారెస్టు అధికారులతో పాటు ఎఫ్ఆర్సీ కమిటీలను ఏర్పాటు చేసి గత సెప్టెంబర్ నుంచి పోడు భూముల సాగుదారులకు హక్కు పత్రాల జారీ విషయంపై అవగాహన సైతం కల్పించారు. అయితే ఇదే అదునుగా కొందరు నూతనంగా అటవీ భూములను నరుకుతూ పోడుకు పాల్పడుతున్న సంఘటనలు మండలంలో వరుసగా చోటు చేసుకుంటున్నాయి. దీంతో మల్హార్‌రావు మండలంలో అటవీ భూముల ఆక్రమణ సాధారణంగా మారింది.

**మల్హార్‌లో ఫారెస్టు అధికారులకు ఇది మాములే..!**

మల్హార్ అడవుల్లో నిత్యం ఏం జరుగుతుందో స్థానిక ప్రజలకు, ఫారెస్టు అధికారులకు తెలిసినా వారు మాత్రం తమకు ఏం తెలియదన్నట్లు నటిస్తూ సిన్సియర్ అధికారులుగా చెలామణీ అవుతున్నారని పలువురు ప్రకృతి ప్రేమికులు ఆరోపిస్తున్నారు. మండలంలో అటవీ భూములతో పాటు జంతువులకు రక్షణ లేకుండా పోయిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎవరైనా ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తేనే నామమాత్రంగా కేసులు నమోదు చేసి చేతులు దులుపుకుంటున్నారు. వీరి కనుసన్నల్లోనే గొడ్డలి కాటు, వన్యప్రాణుల వధ షరా మాములే అన్న చందంగా తయారైంది.

**–ఫారెస్టు అధికారుల సహకరాంతోనే అన్నీ...?**

అటవీ శాఖ అధికారుల సహకారమే ఆక్రమణదారులకు వరంగా మారింది. ఇప్పటికే మండలంలోని తాడిచర్ల దేశబంధం, రుద్రారం, ఎడ్లపల్లి, రుద్రారం, పెద్దతూండ్ల, శాత్రాజ్‌పల్లి, నాచారం బీట్ల పరిధిలో దాదాపు 500ల ఎకరాల అటవీ భూమి ఆక్రమణ జరిగినట్లు పలువురు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. పోడు నూతన ఆక్రమణదారులు ఇచ్చే మాముళ్లే అధికారులు సౌతం కాసుల వర్షం కురిపిస్తున్నాయని మండలంలో హాట్ టాపిక్‌గా మారింది. ఇప్పటికైనా జిల్లా అటవీ శాఖ అధికారులు మండలంలోని బీట్‌ల పరిధిలో విస్తృతంగా పర్యవేక్షణ చేపట్టి సహజ సిద్ధమైన ప్రకృతిని కాపాడాలని పలువురు వేడుకుంటున్నారు.

# మార్మోగిన ఓంకారనాదం

**పరకాల– ప్రభాతవార్త**

ఈ సందర్భంగా పరకాల పట్టణంలోని శ్రీ భవాని కుంకుమేశ్వరస్వామి దేవాలయంలో ప్రధాన అర్చకులు కోమాల్లపల్లి పంచామృతభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించి అలంకరణ చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అదేవిధంగా తీర్థ ప్రసాధాలను భక్తులకు పంపిణి చేశారు. అనంతరం ఆలయం వద్ద మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్తీక మాసం తొలి సోమవారం కావడంతో డివిజన్ వ్యాప్తంగా శివాలయాన్నీ భక్త జనసందోహంతో కిటకిటలాడాయి. ఎంతో పవిత్రమైన కార్తీక మాసపు తొలి సోమవారం కావడంతో భక్తులు శివాలయాలను దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఆలయాల్లో కార్తీక దీపాలు వెలిగించారు. పట్టణంలోని భవానీ కుంకుమేశ్వరస్వామి దేవాలయం, శివాలయంతో పాటు గుడి మిట్టలోని శ్రీరాజరాజేశ్వరిదేవి ఆలయంలో కార్తీక సోమవారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఉదయం నుంచే ఆలయాల్లో భక ఉ్తలు తాకిడి మొదలైంది. పరమేశ్వరుడికి నిర్వహించిన అభిషేకాలను చూసేందుకు భక్తులు బారులుతీరారు.

**అన్నదానం నిర్వహించిన మార్కెట్ చైర్మన్**

అన్ని దానాల కంటే అన్నదానం గొప్ప కార్యక్రమమని పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి అన్నారు. సోమవారం పట్టణంలోని భవాణి కుంకుమేశ్వరస్వామి ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్రమైన కార్తీక మాసంలో ప్రతి రోజు భక్తి భావం అలవర్చుకొని సమాజానికి ఉపయోగపడే మంచి పనులు చేయాలని సూచించారు. సనాతన ధర్మాన్ని మానవత విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపైన ఉందన్నారు. యువకులు మంచి మార్గంలో నడవాలని సూచించారు. ఆలయ కమిటీ సభ్యులు వీరికి ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నెల రోజుల పాటు జరిగే అన్నదానం కార్యక్రమాన్ని స్వీకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ నల్లెల్ల లింగమూర్తి, కౌన్సిలర్ దామెర మొగిళి, బిజెపి నాయకులు సంఘ పురుషోత్తం, దార్ణ నారాయణదాసు, బీఎస్ఆర్ నాయకులు, ఇంగ్లి వీరేష్‌రావు, అవినాష్, నాగరాజు, వేముల రవీందర్ లక్ష్మి, ఆలయ ధర్మకర్తలు, పోచు సుజాత, రాజు, కందుకూరి శ్రీధర్, యర్రం రాజు, రఘుపతి, తదితరులు పాల్గొన్నారు.





# పడకేసిన పశువైద్యం!

(మొదటి పేజీ తరువాయి..)

ఈ గ్రామపంచాయతీ పరిధిలోని దామరవాయి, తంబాపురం, నర్సాపురం, బీరెల్లి, గంగారం, రంగాపురం గ్రామపంచాయతీల్లోని పశువులకు ఈ ఆసుపత్రినే పెద్దదిక్కు అయ్యింది. పశువులకు రకారకాల వ్యాధులు ప్రబలి మృత్యువాత పడుతున్నారని యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైద్యులు లేకపోవడంతో మృత్యువాతపడుతున్నాయి. పాడిగేదెలు, మేకలు, దూడలు, దుక్కిటెద్దులు వ్యాధుల భారిన పడుతున్నాయి. పశువుల ఆసుపత్రి భవనం శిథిలావస్థకు చేరింది. ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. పశువైద్యం సిబ్బంది వైద్యులు నియామకం లేక 10 సంవత్సరాల కాలం అవుతుందని పలు గ్రామాల ప్రజలు అంటున్నారు. పలు దఫాలుగా మండల, జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్ళామంటున్నారు. తాడ్వాయిలో పశువుల ఆసుపత్రి ఉన్నప్పటికి అంతంత మాత్రమే అంటున్నారు. మహిళ డాక్టర్ ఉన్నప్పటికి ఏమి పట్టించుకోదని, ఆసుపత్రికి ఇలా వచ్చి అలా వెళ్తారు .. అసిస్టెంట్ వైద్యులు మాత్రమే ఆసుపత్రిలో ఉంటారని పలు గ్రామాల ప్రజలు తెలిపారు. అంతేకాకుండా వ్యాదుల నివారణ మందులు ఇక్కడికి రావని, జనరల్ మందులు మాత్రమే వస్తున్నాయని రైతులతో అంటున్నారు. పశువైద్యశాఖ ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు వస్తున్నాయి.





# దూరవిద్య డిగ్రీపరీక్ష కేంద్రాల మార్పు

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 31, ప్రభాతవార్త:**

నవంబర్ 2,3,4,5,7,9, 10వ తేదీలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉట్నూర్ పరీక్షా కేంద్రంలో పరీక్షలు వ్రాయు దూరవిద్య బీఏ/బీకాం/బీబీఎం/బీబీఎ/బీఎస్సీ మొదటి, రెండవ, మూడవసంవత్సర విద్యార్థులు పరీక్షాకేంద్రంను ప్రభుత్వ డిగ్రీకాలేజీ(సైన్స్), ఆదిలాబాద్ లోనికి మార్చినట్లు విద్యార్థులు దీనిని గమనించాలని విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎ.నరేందర్ ఒక ప్రకటనలో తెలిపారు.

**– దూరవిద్య పరీక్షలలో 29మంది డిబార్..:**

కాకతీయ యూనివర్శిటీ పరిధిలో జరుగుతున్న దూరవిద్య డిగ్రీ పరీక్షలలో 29మంది డిబార్ అయినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి తెలిపారు. ఈ పరీక్షలలో మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇద్దరు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల కాగజ్‌నగర్‌లో ఐదుగురు, ఉట్నూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 22మంది డిబార్ అయినట్లు అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎ.నరేందర్ తెలిపారు.

# ఆర్ట్స్ కళాశాలలో జాతీయ ఐక్యత ప్రతిజ్ఞ

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 31, ప్రభాతవార్త:**

హన్మకొండ సుబేదారిలోని కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని జాతీయ ఐక్యత ప్రతిజ్ఞ చేపట్టారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య హనుమంతు అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా విద్యార్థులు అధ్యాపకులు జాతీయ ఐక్యత ప్రతిజ్ఞ చేపట్టారు. కార్యక్రమంలో కళాశాల సహాయక రిజిస్ట్రార్ కిష్టయ్య, కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది విద్యార్థులు ప్రతిజ్ఞలో పాల్గొన్నారు. అనంతరం జాతీయ సేవాపథకం ఎన్ఎస్ఎస్ విభాగం విద్యార్థులు కలెక్టర్ కార్యాలయం వరకు ఐక్యత ర్యాలీ నిర్వహించారు.

# మహనీయులకు ఘన నివాళి

**శాయంపేట, అక్టోబరు 31, ప్రభాతవార్త:**

కాంగ్రెస్ మండలపార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని ఇందిరగాంధీ వర్ధంతి, మాజీ ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని శాయంపేట మండలకేంద్రంలోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా మండలపార్టీ అధ్యక్షులు బుచ్చిరెడ్డి మాట్లాడుతూ దేశానికి మొదటి భారత మహిళా ప్రధాని ఇందిరగాంధీ అని, తన విప్లవాత్మకమైన సంస్కరణలతో దేశాన్ని ప్రగతి పథంలో నడిపించిన గొప్ప దార్శనికురాలు అని కొనియాడారు. తన సాహసోపేత నిర్ణయాలతో దేశాన్ని ఐక్యంగా నిలిపిన ధీరశాలి నవభారత నిర్మాత సర్దార్ వల్లభాయ్ పటేల్ వారి ఆవయాలకు అనుగుణంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేయాలని అదేవారికి మనం ఇచ్చే ఘన నివాళి అన్నారు. కార్యక్రమంలో నిమ్మల రమేష్, మారెపెల్లి రాజేందర్,రఫీ, రాజు,విష్ణు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో గీతకార్మికుడి ఆత్మహత్య

**శాయంపేట, అక్టోబరు 31, ప్రభాతవార్త:**

కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న గీతకార్మికుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన పెద్దకొడెపాకలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దకొడెపాకకు చెందిన గట్టు రాంబాబు(40)కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాని, సోమవారం ఉదయం ఇంటినుంచి వెళ్లిన రాంబాబు ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెతికారని, సోమవారం ఉదయం శాయంపేట పరిధిలోని పెద్దకొడెపాక గ్రామంలోని తెల్లవారుజామున తాటి ఎక్కడానికివెళ్లి చెట్లవనంలో ఉన్న మర్రి చెట్టుకు ఉరివేసుకున్న రాంబాబును గుర్తించినట్లు తెలిపారు. ఈవిషయమై మృతుడి భార్యత గట్టు జ్యోతి పోలీసులకు సమాచారం ఇవ్వగా కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఇమ్మడి వీరభద్రరావు తెలిపారు.

# నేడే వీరభద్ర దేవస్థానం బిల్వ పుష్పార్చన

**భీమదేవరపల్లి, అక్టోబర్ 31, ప్రభాతవార్త**

తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన వీరభద్రస్వామి దేవస్థానంలో లక్ష బిల్వ పుష్పార్చన నిర్వహించబడును. వీరభద్ర కొత్తకొండ దేవస్థానంలో మంగళవారం లక్ష బిల్వర్చన పుష్పర్చన కార్యక్రమం పరమహంస ప్రవ్రాజకాచార్య మాధవానంద స్వామి కర కమలములచే ఈ కార్యక్రమం నిర్వహించబడునని ఆలయ ఈఓ కిషన్ రావు తెలిపారు. ఈ లక్ష బిల్వార్చన పూజా కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# తెలంగాణ రాష్ట్ర బీజేపి కో ఇంచార్జ్‌తో బీజేపి నాయకుల సమావేశం

**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**

మునుగోడు నియోజకవర్గం మర్రిగూడెం మండలంలో ఉప ఎన్నిక సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బీజేపి కో ఇంచార్జ్‌గా అరవింద్ మీనాస్‌తో బీజేపి పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా బీజేపి మ్యానిఫెస్టోలలోని అంశాలను ప్రజల్లోకి తీసుకోవడం తదితర అంశాల గురించి ఇన్‌చార్జులు ముఖ్యనాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ పార్లమెంట్ సభ్యులు జింతేదర్ రెడ్డి, బీజేపి రాష్ట్ర పార్టీ జనరల్ సెక్రటరీ బంగారు శృతి, మర్రిగూడెం మండల ఎన్నికల ఇంచార్జులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి, బీజేపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో భార్య మృతి

### భాధతో భర్త ఆత్మహత్యాయత్నం

కేసముద్రం, అక్టోబర్ 31, ప్రభాతవార్త



మృతి చెందిన మంగమ్మ

ఆటో బోల్తా కొట్టిన ప్రమాదంలో భార్య మృతి చెందగా ఆ భాధను తట్టుకోలేని ఆమె భర్త పురగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. మృత్యువుతో పోరాడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విశాద సంఘటన సోమవారం కేసముద్రం మండలంలో చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. మండలం లోని ఉప్పర పల్లి శివారు కొత్త చెరువు తండాకు చెందిన బాదావత్ మంగమ్మ సోమవారం తన పుట్టినింటికి బయలు దేరింది. ఈ క్రమంలో కేసముద్రం మండల కేంద్రం నుండి వెంకట్రాంతండాకు వెళ్లేందుకు మంగమ్మ ఎక్కిన ఆటో మార్గ మధ్యంలో ప్రమాదవశాత్తు బోల్తా కొట్టింది. అందులో ప్రయాణిస్తున్న మంగమ్మ (35) ఆటో కింద ఇరుక్కుపోయి తీ వ్రంగా గాయపడింది. ఆమెతో పాటు ఆటోలో ప్రయాణిస్తున్న మరో ఇద్దరికి కూడా తీవ్రగాయాలయ్యాయి. వారిని వెంటనే మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించగా మంగమ్మ పరిస్థితి విశమంగా ఉండడంత అక్కడి నుండి వరంగల్ ఎంజిఎంకు తరలిస్తున్న క్రమంలో మార్గమధ్యంలోనే ఆమె మృతి చెందింది. ఇదిలా ఉండగా మంగమ్మ మృతి చెందిన వార్త తెలుసుకున్న ఆమె భర్త మైబు ఆ భాధను తట్టుకోలేక తన భార్యలేని జీవితం తనకెందుకంటూ పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. తండా వాసులు అతడిని కూడా మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. కాగా ఆటో బోల్తా సంఘటనపై కేసు నమోదు చేసి మంగమ్మ మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించినట్లు ఎస్ఐ రమేష్‌బాబు తెలిపారు.



చికిత్స పొందుతున్న భర్త మైబు

## నేరాలు-దారుణాలు

## ఉప్పరపల్లిలో షాట్‌సర్క్యూట్ తప్పిన ప్రమాధం

చెన్నారావుపేట, అక్టోబర్ 31, ప్రభాతవార్త



షాట్‌సర్క్యూట్ జరిగి ప్రాణాపాయం తప్పిన సంఘటన మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో సోమవారం ఉదయం నెలకొంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన తిరుపతికి చెందిన ఇంట్లో తెల్లవారు జామున ప్రమాధవశాత్తు, షాట్ సరూ ్యట్ జరిగిందన్నారు. ఈ ప్రమాధంలో ఇంట్లోని సామాగ్రి దెబ్బతిని రూపాయలు ఒక లక్ష 20వేలు ఆస్థి నష్టం వాటిల్లిందని వారు పేర్కొన్నారు. ఆ సమయంలో ఎవరు లేకపోవడంతో ప్రాణాపాయం తప్పిందన్నారు. అలాగే ఇదే గ్రామంలోని దామరకొండ పరిపూర్ణచారి ఇంట్లో సైతం షాట్ సర్క్యూట్ జరిగిందన్నారు. ఈ ప్రమాధంలో 80వేల ఆస్థి నష్టం జరిగిందన్నారు. విద్యుత్ కనెక్షన్ ఇవ్వడంలో జరిగిన తప్పిదాల మూలంగానే ఇలా జరిగిందన్నారు. ఎలాంటి ప్రాణహాని జరగలేదన్నారు. ఇందుకు సంబంధిత విద్యుత్ సిబ్బంది బాద్యత వహించి బాదితులను ఆదుకోవాలన్నారు. కాగా తహసీల్దార్ బన్సీలాల్ ఆదేశాల మేరకు ఆర్ఐ స్వామి, స్థానిక వీఆర్ఏలు వెంటనే ఘటన స్థలానికి చేరుకొని అందుకు సంబందించిన వివరాలు సేకరించారు. ప్రభుత్వం నుండి తగిన సహకారం అందేలా చూడాలన్నారు.

## ఉద్యోగ సంఘాలపై బండి సంజయ్ చేసిన వ్యాక్యలను వెనక్కి తీసుకోవాలి

### ..టీఎన్జీవోస్ జిల్లా ఆధ్యక్షుడు గజ్జెల రామ్ కిషన్

వరంగల్ అక్టోబర్ 31ప్రభాతవార్త:

తెలంగాణ ఉద్యోగ సంఘాల పై బిజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని వరంగల్ జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షుడు గజ్జెల రామ్‌కిషన్ డిమాండ్ చేశారు. సోమవారం టీఎన్జీవోస్ కునద్రం సంఘం పిలుపు మేరకు వరంగల్ జిల్లా టిఎన్జీవోస్ అధ్వర్యంలో ఎంజిఎం కూడలి యందు జిల్లాలోని ఉద్యోగులందరూ పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గజ్జెల రామకిషన్ మాట్లాడుతూ ఉద్యోగుల ఆత్మగౌరవం దెబ్బతిసేల పదేపదే చేస్తున్న అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామని ఉద్యోగుల మనోభావాలను దెబ్బతినే విధంగా మాట్లాడిన బండి సంజయ్ తక్షణమే ఉద్యోగ సంఘాలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. టిఎన్జీవోస్ నాయకులు తెలంగాణ తొలి దశ ఉద్యమం నుండినేటి మలిదశ ఉద్యమం వరకు తమ ఉద్యోగాలను ఫణంగా పెట్టి పోరాడిన విషయాన్ని గుర్తుంచుకోవాలని హితవు పలికారు. తక్షణమే క్షమాపణ చెప్పకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని, రేపటి నుండి ఉద్యోగులందరూ విధులను బహిష్కరించి నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గాజె వేణుగోపాల్, కోశాధికారి పాలకుర్తి సదానందం, సహ అధ్యక్షులు హేమనాయక్, ఉపాధ్యక్షులు మురళీధర్ రెడ్డి, వేముల వేంకటేశ్వర్లు, రాజు, యాకమ్మ, సంయుక్త, కార్యదర్శులు చందర్ రావు,రవిందర్, శ్రీ జ్యోతి, సునీత నాయర్, ఎంజిఎం యూనిట్ కార్యదర్శి రమేష్, కాయకృష్ణ, మాడిశెట్టి శ్రీనివాస్, రజినీకాంత్, విద్యాశాఖ ఫోరం అధ్యక్షులు శ్రీనివాస్, జన్ను భాస్కర్, రాహుల్, శంకేషి రాజేవ్, గజ్జల కుమారస్వామి, తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.




## తహశీల్దార్ కార్యాలయం ఎదుట మహిళా ఆత్మహోత్య యత్నం

నర్సింహులపేట,అక్టోబర్ 31,ప్రభాతవార



తహశీలా ్దర్ కార్యాలయం చుట్టు ఎన్నిసార్లు తిరిగిన పట్టించుకోపోవడంతో తనకు న్యాయం జరుగడం లేదంటూ మండల కేంద్రానికి చెందిన సుంకరి సుజాత తహశీల్దార్ కార్యాలయం ముందే పెట్రోల్ పోసుకుని ఆత్మహోత్యకు పాల్పడ్డ సంఘటన సోమవారం చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై మంగిలాల్ సంఘటన స్థలానికి చేరుకుని బాదితురాలుకు సమస్య ఉంటే అధికారులు తీరుస్తారని, సంమయవం పట్టాలని నచ్చజెప్పి ఇంటికి పంపించారు. అసలు విషయంలోకి వస్తే ఆమే తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి..తన భూమి సమస్యను పరిష్కరించాలని ఎన్నిసార్లు బదిలీపై పోయిన తహశీల్దార్ విజయ్‌కుమార్‌కు తెలిపినా ఫలితం లేదని, కనీసం పట్టించుకోలేదన్నారు. ఈక్రమంలో విసుకుచెందిన తాను ఆత్మహోత్యకు పాల్పడ్డట్లు తెలిపారు. ఆత్మహోత్య చేసుకుంటేనైనా అధికారులకు కనువిప్పు కలిగి, చలనం వస్తుందని భావించానని తెలిపారు.

## అత్యాచార కేసులో అంబాల అనిల్ రిమాండ్

టేకుమట్ల(చిట్యాల), అక్టోబర్ 31, ప్రభాతవార్త



టేకుమట్ల మండలంలోని అంకుషాపూర్ గ్రామానికి చెందిన అంబాల అనిల్ పై అత్యాచార కేసు నమోదు అయి, రిమాండ్ చేసినట్లు చిట్యాల సి.ఐ పులి వెంకట్ తెలిపారు. సోమవారం టేకుమట్ల పోలీస్‌స్టేషన్‌లో విలేఖర్ల సమావేశంలో సి.ఐ పులి వెంకట్ మాట్లాడుతూ అంబాల అనిల్ అనునతడు ద్రవిడ బహుజన సమితి జిల్లా అధ్యక్షుడని భర్త చనిపోయిన ఒక మహిళకు మాయ మాటాలు చెప్పి పెళ్ళి చేసుకుంటానని నమ్మించి ఆమెను బలవంతంగా శారీరకంగా వాడుకోని తన పైన అత్యాచారం చేసి, తన భర్త ఆస్తీ అమ్మగా వచ్చిన ఆరు లక్షల రూపాయలు కాజేశాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు సి.ఐ పులి వెంకట్ అన్నారు. అనిల్ పై గతంలో వివిధ పోలీస్ స్టేషన్ల్ దోంగతనం, గంజాయి, గడుంబా, చీటింగ్ కేసులు ఉన్నాయని అన్నారు. గ్రామాలలో ఎవరైనా అమ్మాయిల విషయంలో అసభ్యంగా ప్రవర్తించి నట్లయితే కఠిన చర్యలు తప్పవని సి.ఐ హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో ఏఎస్సై ఇటీయాహాస్ కానిస్టేబుల్ మధుకర్ తదితరులు పాల్గోన్నారు.

## రేషన్ బియ్యంను తరలిస్తే చర్యలు తప్పవు

-మొగుళ్లపల్లి తహశీల్దార్ సుమన్

### -12క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

### -నిందితునిపై కేసు నమోదు..

మొగుళ్లపల్లి, అక్టోబర్ 31, ప్రభాతవార్త



మండలంలోని వాగు అవతలి గ్రామాలలో నిరుపేదలకు చెందాల్సి న రేషన్ బియ్యాన్ని కొందరూ అక్రమార్కులు ప్రజల వద్ద నుండి అక్రమంగా కొనుగోలు చేస్తున్నారనే సమాచారంతో తహ శీల్దార్ సుమన్ ఆదేశాల మేరకు ఆర్ఐ సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని గండ్లకుర్తి గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి మాటువేసి ఇతర ప్రాంతాలకు బోలేరో వాహనంలో తరలిస్తుండగా 12క్వింటాళ్ల బియ్యంను పట్టుకొని స్వాధీనపర్చుకున్నట్లు తెలిపారు. రేషన్ బియ్యం తరలసిస్తున్న నిందితుడు చిట్యాల మండలం జూకల్ గ్రామానికి చెందిన కదం రాజుపై కేసు నమోదు చేసి బోలేరో వాహనాన్ని స్థానిక పోలీసులకు అప్పగించినట్లు అదేవిధంగా పట్టుకున్న రేషన్ బియ్యాన్ని సీజ్ చేసి మొట్లపల్లి రేషన్ డీలర్ బజ్జూరి చంద్రమౌళికి అందజేసినట్లు తెలిపారు. ఈదాడుల్లో విఆర్ఏలు పరమేష్, భూమయ్య, సమ్మయ్యలు ఉన్నారు.

## ఎకాటరాయుళ్లను పట్టుకున్న టాస్క్‌ఫోర్స్,



## స్టేషన్‌ఘన్‌పూర్ పోలీసులు

స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 31, ప్రభాతవార్త:

స్టేషన్‌ఘన్‌ఫూర్ డివిజన్‌కేంద్రంలోని బుడిగజంగాల కాలనీలో పేకాడుతున్నారన్న నమ్మదగిన సమాచారం వలన టాస్క్‌ఫోర్స్ అలాగే స్టేషన్‌ఘన్‌పూర్ పోలీసులు రైడ్‌చేసి ఏడుగురు పేకాటరాయుళ్లను సోమవారం పట్టుకున్నారు. వారి వద్దనుంచి రూ.16,420నగదు, ఏడు స్మార్ట్‌ఫోన్లు స్వాధీన పర్చుకున్నట్లు వారు తెలిపారు. పేకాట ఆడుతు

## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టీఆర్ఎస్ నాయకులు

పోచమ్మమైదాన్, అక్టోబర్ 31, ప్రభాతవార్త



గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం 24వ డివిజన్ పరిధిలోని శివ హాస్పటల్ చైర్మన్ డాక్టర్ బి. శివకుమార్ జన్మదినం సందర్భంగా 24వ డివిజన్, జిల్లా టీఆర్ఎస్ నాయకులు ఆకుతోట రామ తేజస్వినీ శిరీష్ స్వయంగా ఆయన ఆస్పత్రికి వెళ్లి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలువాతోఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ టీఆర్ఎస్ నాయకులు శివరాజ్, హాస్పటల్ బృందం సుక్కు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

### -ఇద్దరిపై కేసు నమోదు..

చిట్యాల, అక్టోబర్ 31, ప్రభాతవార్త

ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కృష్ణ ప్రసాద్ తెలిపారు. టేకుమట్ల మండలం అంకుషాపూర్ గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ సాయిరాం టిఎస్03-యుబి 2565అనే నెంబర్ గల ట్రాక్టర్‌లో ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తుండగా కైలాపూర్ మూలమలుపు వద్ద పట్టుకున్నట్లు తెలిపారు. డ్రైవర్ సాయిరాంతో పాటు ఓనర్ పెరుమాండ్ల లింగయ్యలపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చెప్పారు. దాడుల్లో కానిస్టేబుల్స్ శ్రీధర్, అస్లాం, జానీ సిబ్బంది పాల్గొన్నారు.

# పరకాల వార్త

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు

*రాయపర్తి, అక్టోబర్ 31, ప్రభాతవార్త*



రాయపర్తి మండలంలోని బంధనపల్లి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలుకపల్లి రమేష్ సోదరుడు ఎలుకపల్లి సంతోష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా సోమవారం వారి కుటుంబ సభ్యులను ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఉషాదయాకర్‌రావు పరామర్శించారు. ఈ కార్యక్రమం జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎండి నయీమ్, స్థానిక సర్పంచ్ భూక్య దీప్ల నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి ఉస్మాన్, మండల పార్టీ సహాయ కార్యదర్శి ఘౌడిశెట్టి రామరావు, రాయపర్తి గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్‌యాదవ్, ఉపసర్పంచ్ నాగేశ్వరావు, పిఎసిఎస్ డైరెక్టర్ పూర్ణచందర్, చెవ్వు నారాయణ, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మిల్ట్రీ ఇంజనీరింగ్ సర్వీస్ అధికారులకు గ్రామస్తుల ఆహ్వానం

*పర్వతగిరి, అక్టోబర్ 31, ప్రభాతవార్త*



చింతనె క్కొండ గ్రామపంచాయతీలో విలేజ్ స్టడీ ప్రోగ్రాంలో భాగంగా మిలటరి ఇంజనీరింగ్ సర్వీస్ అధికారులు ఐదు రోజుల పాటు స్టడీ చేయనున్నారు. గ్రామసర్పంచ్ గటిక సుష్మ పూలబోకేతో మిల్ట్రీ ఇంజనీరింగ్ సర్వీసు అధికారులకు ఆహ్మానం పలికారు. అనంతరం శాలువాలతో సత్కరించారు. అధికారులు, వివిధ శాఖల అధికారులతో ప్రజలతో మాట్లాడారు. నేడు ఉదయం గ్రామంలో పాదయాత్ర చేసి ప్రజలతో వివిధ రకాల అభివృద్ధి కార్యక్రమాలపై చర్చిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మిలటరీ ఇంజనీరింగ్ సర్వీస్ అధికారుల వెంట ఎంపిడివో చక్రాల సంతోష్‌కుమార్, ఎంపివో పాక శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి సరిత, వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# మహనీయుల సేవలు మరువలేనివి

*పర్వతగిరి, అక్టోబర్ 31, ప్రభాతవార్త*

మాజీ ప్రధాని ఇందిరాగాంధీ, ఉక్కుమని సర్దార్ వల్లబాయ్ పటేల్ సేవలు ఎన్నటికి మరువలేని యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అనిల్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని, స్వర్గీయ ఇందిరాగాంధీ 38వ వర్ధంతి, ఉక్కుమనిషి స్వర్గీయ సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అనిల్ మాట్లాడుతూ బడుగు బలహీణ వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి, విప్లవాత్మకమైన సంస్కరణలతో దేశాన్ని ప్రగతి పథంలో నడిపించిన దర్శనీకురాలు, భారత దేశ రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించి ఉక్కు



మనిషిగా పేరుగాంచిన భారత దేశ ప్రధానిగా ఎనలేని సేవలు అందించి, విప్లవాత్మకమైన సంస్కరణలతో దేశాన్ని ప్రగతి పథంలో నడిపించిన దార్శనీకురాలు గరీబీ హటావో అంటూ దేశంలో పేదరికం నిర్మూలన కోసం కృషి చేసిన తొలి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ అన్నారు. పోతు పోతు బ్రిటీష్ వారు ఈ దేశాన్ని కుట్రతో విచ్ఛిన్నం చేయాలని చేసిన ఆలోచనను అందరికంటే ముందే గ్రహించి 540 సంస్థానాలను ఏకం చేసి అఖండ భారతావనికి అంకురార్పణ చేసిన గొప్ప దేశ భక్తుడు, స్వాతంత్ర భారత తొలి ఉప ప్రధాని, తొలి హోమ ంత్రిగా దేశాన్ని ఏకఖండంగా తీర్చిదిద్ది మనలో సమైఖ్య స్పూర్తిని నింపిన ఉక్కు మనిషి సర్దార్ వల్లబాయ్ పటేల్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి ఎంపిటిసి బొట్ల మహేంద్ర, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బొక్కల ప్రమోద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేచినేని మోహన్‌రావు, కాంగ్రెస్ పార్టీ పర్వతగిరి పట్టణ అధ్యక్షులు కూసం రామచందర్, యూత్ కాంగ్రెస్ పర్వతగిరి మండల అధ్యక్షుడు ఉడుదల కృష్ణ, ఎస్సీ సెల్ మండల కన్వీనర్ నరుకుడు రవీందర్, యూత్ కాంగ్రెస్ పర్వతగిరి గ్రామ ఉపాధ్యక్షులు నూనె మణికంఠ, యూత్ కా ంగ్రెస్ నాయకులు శ్రావణ్, రంజిత్, శ్రావణ్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## శాశ్వత జీవో విడుదల చేయడం హర్షణీయం

**-బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మార్క రఘుపతిగౌడ్**

*పరకాల, అక్టోబర్ 31, ప్రభాతవార్త*

సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ మహరాజ్ జయంతి ఆగస్టు 18న, వర్ధంతి ఏప్రిల్ 2న ఉత్సవాలను రాష్ట్ర పండుగను అధికారికంగా నిర్వహించేందుకు శాశ్వత జీవో ప్రకటన విడుదల చేయడం హర్షనీయం అని బీఆర్ఎస్ నాయకులు మార్క రఘుపతిగౌడ్ తెలిపారు. ప్రత్యేక జీవో ప్రకటన చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్, రాష్ట్ర అబ్కారి శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిలకు గౌడ సంఘం తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలి తెలుగు బహుజన చక్రవర్తి, 21 కోటలు నిర్మించి, 30 సంవత్సరాలు పరిశీలించి, ఏడున్నర నెలల పాటు గొల్కొండను ఏలినటువంటి చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న వమారఘ్ అని ఆయన కొనియాడారు. ఒక కల్లుగీత కార్మికుడిగా పోరాటం ప్రారంభించి, బహుజన రాజ్యాధికారం కోసం తమ జీవితాన్ని త్యాగం చేసిన వమనీయుడు అన్నారు. అటువంటి మహానుభావుడిని గుర్తించి జయంతి, వర్ధంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా, రాష్ట్ర స్థాయిలో చేయాలని జీవో జారి చేసినందుకు ముఖ్యమంత్రి కేసిఆర్, మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. గత ఏ ప్రభుత్వాలు చేయనటువంటి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి, వర్ధంతిలకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక జీవో విడుదల చేయడం గొప్ప విషయమని అన్నారు. జీవోతో తెలంగాణ వ్యాప్తంగా సరా ్దర్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి, వర్ధంతిలను ప్రభుత్వం తరుపున ప్రతి ఏటా అధికారికంగా నిర్వహిస్తోందని ఆయన పేర్కొన్నారు.



## బిజెవైఎం ఆధ్వర్యంలో ఘనంగా ఉక్కు మనిషి జయంతి వేడుకలు

*రాయపర్తి, అక్టోబర్ 31, ప్రభాతవార్త*

సర్దార్ వల్లబాయ్‌పటేల్ జయంతి వేడుకలను మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో బిజెవైఎం మండల శాఖ ఆధ్వర్యంలో బిజెవైఎం మండల ప్రధాన కార్యదర్శి గోరంట్ల ప్రభాకర్ చిత్రపటానికి బిజెపి నాయకులు పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా బిజెవైఎం జిల్లా జనరల్ సెక్రటరి నూనె అనిల్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు తొలి ఉప ప్రధాని భారత హోంమంత్రి సర్దార్ వల్లబాయ్ పటేల్ అని, 530 సంస్థానాలను భారత దేశంలో విలీనం చేసిన దిరుగుడ సర్దార్ అని ఉక్కు మనిషి బిరుదును పొందిన ఘనుడు ఉప ప్రధానిగా విశేష సేవలు అందించిన మహనీయుఉడు అన్నారు. పటేల్ స్వాతంత్రం వచ్చిన సంవత్సరం గడిచిన హైదరాబాద్ సంస్థానాని ్న నిజం నవాబుల చరసాలలో బందీ అయి కుట్రలు జరుగుతున్న క్రమంలో హోంమంత్రిగా సైనికులతో వచ్చి హైదరాబాద్ సంస్థానాన్ని స్వాధీనం చేసుకున్న వీరుడు సర్దార్ వల్లబాయ్‌పటేల్ అని అన్నారు. నిజాం అరాచకాలు దోపిడిల నుండి తెలంగాణను విముక్తి కలిగించిన మహనీయులు సర్దార్ పటేల్ అని అన్నారు. దేశ యువత వారి ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బూర్గు నవీన్, బిజెవైఎం నియోజకవర్గ కన్వీనర్ ఎనగందుల శ్రావణ్, నాయకులు రాపాక రాజు తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ వల్లబాయ్ పటేల్ సేవలు చిరస్మరణీయం

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

బ్రిటిష్ పాలన అనంతరం ఎన్నో స్వతంత్ర్య రాజ్యాలను తన చాకచక్యంతో ఏకం చేసిన సర్దార్ వల్లబాయ్ పటేల్ సేవలు ప్రతి భారతీయునికి ఆదర్శమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సురేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జాతీయ ఐక్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎస్పీ సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ ప్రాంతంను సైనిక చర్య ద్వారా భారతదేశంలో కలిపిన సాహసవంతుడు సర్దార్ వల్లబాయ్ పటేల్ మన అందరికి ఆదర్శమని అన్నారు. అనంతరం ఐక్యత ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ శ్రీనివాసులు, భూపాలపల్లి డీఎస్పీ రాములు, ఇన్స్‌పెక్టర్‌లు సిహెచ్ రాజిరెడ్డి, జానీనర్సింహులు, పెద్దన్నకుమార్, అజయ్, జితేందర్‌రెడ్డి, సంతోష్, సతీష్, డిపిఓ ఏవో ఆయూబ్‌ఖాన్, సూపరెండెంట్ సోఫియా సుల్తానా పాల్గొన్నారు.

# అధ్వంతా విత్తనాలతో అధిక దిగుబడి

**సేల్స్ మేనేజర్ పహనికుమార్**

*పరకాల, అక్టోబర్ 31, ప్రభాతవార్త*

యూపిఎస్ అధ్వంత పీఏసీ- 751 విత్తనాలతో అధిక దిగుబడులు సాధించవచ్చునని జిల్లా సేల్స్ మేనేజర్ పహనికుమార్ అన్నారు. సోమవారం మండలంలోని పోచారం గ్రామంలోని ముడిగొండ శ్రీను అనే రైతు చేనులో అద్వాంత సీడ్స్ పీఏసీ 751 లైట్ అనే మొక్కజొన్న రకంపై క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పహనీ కుమార్ మాట్లాడుతూ యాపిల్ అద్వాంత అనే మొక్కజొన్న రకం ఎటువంటి వాతావరణ పరిస్థితులలోనైనా ఏడు తెగుళ్లను తట్టుకుంటుందన్నారు. ఈ రకం కంటే పొడవుగా ఉండి అధిక బరువైన గింజలను కల్గి ఉంటుందని రైతులకు వివరించారు. పిఏసి 751 విత్తనాలు



రైతులకు అధిక దిగుబడులు సాధించే విధంగా శాస్త్రవేత్తల పర్యవేక్షణలో తయారు చేపబడుతాయన్నారు. ఈ విత్తనాల ద్వారా తక్కువ పెట్టుబడి ఎక్కువ లాభాలను రైతులు పొందవచ్చునన్నారు. అధ్వాంత కంపెనీకి చెందిన విత్తనాలు నాణ్యతతో ఉంటాయన్నారు. అనంతరం రైతు శ్రీను మాట్లాడుతూ ఒక ఎకరానికి 33.6 క్వింటాళ్ల దిగుబడి వచ్చిందని అధిక వర్షాలకు దెబ్బతినకుండా చేసు ఎత్తు తక్కువగా పెరిగి కింద పడకుండా, గింజ నారింజ రంగులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి ఓ చిట్టి రమేష్, చింతం వినయ్ 200 మంది రైతులు పాల్గొన్నారు.

## దివ్యాంగున్ని ఆప్యాయంగా పలకరించిన శ్రీనుబాబు

*మహముత్తారం, అక్టోబర్ 31, ప్రభాతవార్త*

మహముత్తారం మండలంలోని స్తంభంపల్లి(పిపి) గ్రామంలో ఓ దివ్యాంగునిని అప్యాయంగా శ్రీపాద ట్రస్టు చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు పలకరించి తన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో చేపట్టిన ప్రగతిపై శ్రీనుబాబు వాకాబు చేశారు. ఆయన వెంట స్థానిక కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.



# ఇందిరా గాంధీ మరియు సర్ధార్ వల్లభాయ్ పటేల్‌కి ఘన నివాళులు

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ మరియు ఉప ప్రధాని సర్ధార్ వల్లభాయ్ పటేల్‌కి కాంగ్రెస్ నాయకులు ఘనంగా నివాళుల ర్పించారు.భారత దేశ ప్రధాని ఇందిరా గాంధీ 38వ వర్ధంతి మరియు భారత దేశ మాజీ ఉప ప్రధాని సర్ధార్ వల ్లభాయ్ పటేల్ 147వ జయంతి సంతర్భంగా హన్మకొండ మరియు వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశానుసారం సోమవారం హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత దేశ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ మరియు భారత దేశ మాజీ ఉప ప్రధాని సర్ధార్ వల్లభాయ్ పటేల్ చిత్ర పటాలకి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ సంపత్ యాదవ్ అండ్ గ్రేటర్ వరంగల్ మైనారటీ సెల్ చైర్మన్ మిర్జా అజీజుల్లా బేగ్ మాట్లాడుతూ ఇందిరా గాంధీ మొదటిసారి బ్యాంకులకు జాతీయం చేయడం,దళిత, గిరిజన,



బలహీన వర్గాల పేదలందరికీ భూ పంపిణీ చేసి అనేక సంస్క రణలు చేపట్టారు.గరీబీ హటావో అనే నినాదంతో దేశ ప్రజలని ఉత్తేజ పరిచింది. పేదరికాన్ని నిర్మూలించడానికి ఇరవై సూత్రాల పథకాన్ని రూపొందించింది స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం దేశంలో ఏర్పడ్డ అనిశ్చితిని, అనైక్యతను తన చతురతతో సర్ధార్ వల్లభాయ్ పటేల్ పరిష్కరించారు.దేశ విభజన అనంతరం అనేక ప్రాంతాలలో జరిగిన అల్లర్లను చాకచక్యంతో అణచివేశాడు.తను ప్రముఖ స్వాతంత్ర్య యోధుడినేగానే కాకుండా స్వాతంత్ర్యానంతరం సంస్థానాలు భారతదేశములో విలీనం కావడానికి గట్టి కృషి చేసి సఫలుడై ప్రముఖుడిగా పేరు పొందారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ చైర్మన్ బంక సరళ, గ్రేటర్ వరంగల్ మైనారిటీ సెల్ చైర్మన్ మిర్జా అజీజుల్లా బేగ్, మాజీ కార్పొరేటర్ నసీం జహాన్, సీనియర్ నాయకులు తౌటం రవీందర్, వై భాస్కర్, మహమ్మద్ నసీర్, నల్ల సత్యనారాయణ, గ్రేటర్ వరంగల్ ఉపాధ్యక్షుడు మహమ్మద్ సమద్, గ్రేటర్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బొంత సారంగం, సయ్యద్ అజ్గర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్ యాదవ్, డివిజన్ అధ్యక్షుడు బాబా భాయి, మహమ్మద్ జాఫర్, ఒరుగ ంటి పూర్ణ, సత్తు రమేష్, కొండ నాగరాజు, బంక సతీష్ యాదవ్, తక్కలపల్లి మనోహర్, సింగారపు రవి ప్రసాద్, వల్లపు సతీష్, పాలడుగుల ఆంజనేయులు, బి.శ్రీధర్ యాదవ్, దోపతి రవి, నాయకులు కాసు ఫ్రాన్సిస్ రెడ్డి, దోమ లింగా రెడ్డి, లలిత, వెల్దండి రమేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ జామీరుద్ధీన్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్రం

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:




హనుమకొండ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను హరిస్తుందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు తక్కల్లపెల్లి శ్రీనివాస్‌రావు అన్నారు. సోమవారం ఏఐటియుసి 103వ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమాన్ని హనుమకొండలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయం నుండి హరిత కాకతీయ హోటల్ వరకు వందలాది మందితో ర్యాలీ నిర్వహించారు. అనంతరం హరిత హోటల ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన ఏఐటియు పథకాన్ని తక్కళ్లపెల్లి శ్రీనివాస్‌రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మోడి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి శ్రమ జీవులైన కార్మికులపై దాడి ప్రారంభించిందని అన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను కార్పొరేట్, పెట్టుబడి దారీ శక్తులకు అనుకూలంగా మార్చివేసారని, 44 కోడ్‌లుగా ఉన్న కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా మార్చారని అన్నారు. 1920లో అక్టోబర్ 31న దేశంలోనే మొట్టమొదటి కార్మిక సంఘంగా ఏర్పడిన ఏఐటియుసి నాటి నుండి నేటి వరకు కార్మిక హక్కులను పరిరక్షించడంలో ముందున్నదని అన్నారు. రానున్న రోజుల్లో అన్ని రంగాల కార్మికులను చైతన్య పరిచి



సంఘటిత పరిచి వారి హక్కుల పరిరక్షణకు పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, గౌరవధ్యక్షులు నేదునూరి రాజమౌళి, ఉప ప్రధాన కార్యదర్శి మదెల్ల ఎల్లేష్, ఉపాధ్యక్షులు మర్రి శ్రీనివాస్, మునిగాల బిక్షపతి, మాలోతు శంకర్, ఆదరి రమేష్, కార్యదర్శి గుంటి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపార నైపుణ్యాలతోనే వ్యాపారసంస్థ అభివృద్ధి

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 31, ప్రభాతవార్త:

వ్యాపార నైపుణ్యాలతోనే వ్యాపారసంస్థ అభివృద్ధి అని విశ్రాంత కామర్స్ ఆచార్యులు ఆచార్య ఎస్.కమలేశ్వర్‌రావు అన్నారు. మహాత్మాగాంధీ నేషనల్ కౌన్సిల్ ఆఫ్ రూరల్ ఎడ్యుకేషన్, భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వశాఖ, విశ్వవిద్యాలయ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ సంయుక్తంగా సోషల్ ఎంటర్ప్రేనర్‌షిప్, సస్టైనాబిలిటీ అండ్‌రూరల్ ఎంగేజ్మెంట్ -ఫోకస్ ఆన్ స్కిల్లింగ్ ఫర్ ఎంటర్ప్రేనర్‌షిప్ అనే అంశంపై విశ్వవిద్యాలయ కామర్స్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఆచార్య పి.వరలక్ష్మీ అధ్యక్షతన ఎంపికచేసిన పరిశోధకులు, అధ్యాపకులతో సోమవారం ప్రారంభమైన కార్యశాలలోకీలక ఉపన్యాసం చేశారు. టెక్నాలజీ విషయంలో ఎప్పటికప్పుడు అప్ టు డేట్ ఉండాలన్నారు. ఇక్కడనేర్చుకున్న విషయాలు విద్యార్థులకు చేరవేయాలన్నారు. వారిని వ్యవస్థాపకులుగా మార్చాలన్నారు. కార్యక్రమంలో ఆచార్య కె.ఓంప్రకాష్, మహాత్మాగాంధీ నేషనల్ కౌన్సిల్ ఆఫ్ రూరల్




ఎడ్యుకేషన్, భారత ప్రభుత్వ విద్యామంత్రిత్వశాఖ బాధ్యులు, కార్యశాల సమన్వయకులు వెం రవీందర్‌రెడ్డి, కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.వరలక్ష్మీ మాట్లాడారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ సంచాలకులు డాక్టర్ ఎస్.నరసింహచారితోపాటు పలువురు బోధనా సిబ్బంది, అనుబంధ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు. ఆన్‌లైన్‌లో ప్రతీ ఒక్కరికి సర్టిఫికెట్‌ను అందచేశారు.

## సమైఖ్య భారత సృష్టికర్త సర్దార్ వల్లబాయిపటేల్

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 31, ప్రభాతవార్త:

సమైఖ్య భారత సృష్టికర్త సర్దార్ వల్లబాయ్‌పటేల్ అని కేయూ వీసీ ఆచార్య టి.రమేష్ అన్నారు. సర్దార్ వల్లబాయి పటేల్ జయంతిని పురస్కరించుకుని రాష్ట్రీయ ఏక్తా దివస్ సందర్భంగా విద్యార్థులు ర్యాలీని యూనివర్శిటీ రెండవ గేట్‌నుంచి జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ మొదటి గేటు మీదుగా పరిపాలన భవనం వరకు కొనసాగింది. అనంతరం ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సర్దార్ వల్లభబాయి పటేల్ ఆయన చొరవ, ముందుచూపుతోనే సంస్థానాలను వీలీనంచేసి అఖండ భారతానిన నిర్మించుకోగలిగినట్లు తెలిపారు. నేటి యువత వారిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. విశ్వవిద్యాలయ పరిపాలన భవన ప్రాంగణంలో ఉద్యోగులు, విద్యార్థులచే రిజిస్ట్రార్ ఆచార్య బి.వెంకట్రామరెడ్డి రాష్ట్రీయ ఏక్తా దివస్ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డాక్టర్ ఈసం నారాయణతోపాటు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు పాల్గొన్నారు.

## నేడే వీరభద్ర దేవస్థానం బిల్వ పుష్పార్చన

భీమదేవరపల్లి, అక్టోబర్ 31, ప్రభాతవార్త

తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన వీరభద్రస్వామి దేవస్థానంలో లక్ష బిల్వ పుష్పార్చన నిర్వహించబడును. వీరభద్ర కొత్తకొండ దేవస్థానంలో మంగళవారం లక్ష బిల్వర్చన పుష్పర్చన కార్యక్రమం పరమహంస ప్రవ్రాజకాచార్య మాధవానంద స్వామి కర కమలములచే ఈ కార్యక్రమం నిర్వహించబడునని ఆలయ ఈఓ కిషన్ రావు తెలిపారు. ఈ లక్ష బిల్వార్చన పూజా కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొనాలని కోరారు.




## ఉక్కు మనిషి జయంతి సందర్భంగా టీఎస్ఎన్‌పీడీసీఎల్ ఉద్యోగుల ప్రతిజ్ఞ

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెని ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ (టీఎస్ఎన్‌పీడీసీఎల్) కార్యాలయం విద్యుత్ భవన్‌లో సోమవారం సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతి సందర్భంగా సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ అన్నమనేని గోపాల్‌రావు, డైరెక్టర్లు వెంకటేశ్వర్‌రావు, పి.గణపతి, పి.సంధ్యరాణి, పి.మోహన్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, సంస్థ ఉద్యోగులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ ప్రతిజ్ఞ దేశ ఐక్యమత్యం, సమగ్రత భద్రతను కాపాడటానికి స్వయంగా అంకితమవుతానని, అంతేగాక ఈ సందేశాన్ని తోటి వారందరికి విస్తరింప చేయడానికి గట్టిగా కృషి చేస్తానని సత్యనిష్టతో ప్రతిజ్ఞ చేస్తున్నానన్నారు. సర్దార్ వల్లబాయ్ పటేల్ యొక్క దార్శనీకత చర్య వల్ల లభ్యమైన నాదేశ ఏకీకరణ స్ఫూర్తితో ప్రతిజ్ఞ చేశారు. అంతేగాక నాదేశ అంతర్గత భద్రతను పటిష్ట పరచచడానికి స్వీయ తోడ్పాటునందిస్తానని సత్యనిష్టతో తీర్మాణం చేశారు. ఆ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రేడియో వ్యాఖ్యాతలను జర్నలస్టులుగా గుర్తించాలి : మోటె చిరంజీవి

### వినతి పత్రాన్ని మిడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణకు అందజేసిన వ్యాఖ్యాతలు

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



రేడియో వ్యాఖ్యాతలను జర్నలిస్టులుగా గుర్తించాలని మోటె చిరంజీవి అన్నారు.సోమవారం వరంగల్ ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ హెచ్ 143 గ్రేటర్ వరంగల్ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వరంగల్ రేడియో జర్నలిస్ట్ అసోసియేషన్ మోటె చిరంజీవి ఆధ్వర్యంలో ఆకాశవాణి వరంగల్ కేంద్రంలో పని చేస్తున్న 60 మంది వ్యాఖ్యాతలను జర్నలిస్ట్‌లుగా పరిగణించాలని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణకి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు మోటె చిరంజీవి మాట్లాడుతూ గత 32 సంవత్సరాల నుండి ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని పనిచేస్తున్న టువంటి రేడియో వాఖ్యాతలను జర్నలిస్ట్‌గా పరిగణించాలని జర్నలిస్ట్‌ల మాదిరిగా సభ్యత్వముఈ కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి హర్షం సదానందం, గౌరవ అధ్యక్షులు మొగిలిచర్ల జనార్ధన్, గౌరవ సలహాదారుడు డాక్టర్ ఎల్లయ్య పసుల, ఉపాధ్యక్షుడు గాదే శ్యాం, ప్రచార కార్యదర్శి సందేల కిషోర్, కమిటీ సభ్యులు సతీష్, భాగ్యలక్ష్మి, మమత, వాణి, సంధ్య, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగికి విరమణ సన్మానం

శాయంపేట, అక్టోబరు 31, ప్రభాతవార్త:

శాయంపేట మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆఫీస్ సబార్డినేట్‌గా బాధ్యతలు నిర్వర్తించిన వడియల శ్రీనివాస్‌రెడ్డి సోమవారం 61సంవత్సరాలు నిండినందున ఉద్యోగ విరమణ చేశారు. ఈసందర్భంగా జరిగిన సన్మాన కార్యక్రమంలో ఎంపీఈ మెతుకు తిరుపతిరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో అమంచ కృష్ణమూర్తి, ఎంపీవో బుర్ర రంజిత్, కార్యాలయ సిబ్బంది సమక్షంలో కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.




## ట్రైని కలెక్టర్లకు స్వాగతం పలికిన గ్రామస్తులు

*దుగ్గొండి, అక్టోబర్ 31, (ప్రభాతవార్త)*

మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో ట్రేనీ కలెక్టర్లకు గ్రామస్తులు స్వాగతం పలికారు. డాక్టర్ ఎంఆర్‌సిహెచ్‌డి హెచ్‌ఆర్‌డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ తెలంగాణ ఆల్ ఇండియా సర్వీస్ సెంట్రల్ సివిల్ సర్వీసెస్ నాలుగో బ్యాచ్‌కు



చెందిన సెక్యూరిటీ విలేజ్ స్టడీ ప్రోగామ్‌పై వచ్చిన ట్రేని కలెక్టర్లు విజయశ్రీ, శుభం అగర్వాల్, వర్ష, విశ్వాస, మనీష్‌కుమార్‌లకు ఘన స్వాగతం లపికి బోకేలతో శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో గ్రామాలు ఎలా అభివృద్ధి చెందు తున్నాయి. సంక్షేమ పథకాలు ఎలా అమలవుతున్నాయి. గ్రామీణ అభివృ ద్ధిపై స్టడీ స్థితి గతులను తెలుసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం అన్ని శాఖలతో సమావేశం నిర్వహించారు. ఆశా కార్యకర్తలు అంగన్‌వాడి, రెవిన్యూ, వైద్యం, పాఠశాల, నిర్వాహణ ఎలా ఉందో వాటిపైన గ్రామాల స్థితి గతులు ఎలా అభివృద్ధి చెందుతున్నాయో తెలుసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పాండవుల సురేందర్, ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, ఎంపిడివో కృష్ణప్రసాద్, ఎంపివో శ్రీధర్‌గౌడ్, ఎంఆర్‌వో సంపత్‌కుమార్, ఎంపిటిసి సుమన్, సొసైటి డైరెక్టర్ పురుషోత్తం, పంచాయతీ కార్యదర్శి కొండాయిల్‌రెడ్డి, హెచ్ఎం నరేష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సిబ్బంది సేవలు మరువలేనివి

*నల్లబెల్లి, అక్టోబర్ 31, (ప్రభాతవార్త)*

నిత్యం సమాజంలోని ప్రజలకు ఆరోగ్య సేవలందించడంతో పాటు కరోనా కష్టకాలంలో మేమున్నామంటూ వెన్నుతట్టిన ఆరోగ్య సిబ్బంది సేవలు మరువలేనివని నల్లబెల్లి సర్పంచ్ నానబోయిన రాజారాం పేర్కొన్నారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో సోమవారం చైల్డ్‌ఫండ్ ఇండియా అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ముందుగా స్థానిక సర్పంచ్ రాజారాం శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ ఆరోగ్య సేవా మరువలేనిదని ఈ స్వచ్ఛంద సంస్థ ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ శిబిరంలో స్థానిక ప్రభుత్వ వైద్య అధికారి శశికుమార్, పల్లెదావకాన వైద్య అధికారి నవీన్ పాల్గొని గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఉచితంగా మందులను అందజేశారు. ఈ నేపథ్యంలో ప్రజలకు అంటువ్యాధులు, ఇతర రుగ్మతలపై వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సూపర్‌వైజర్ కే.కుమారస్వామి, ఎల్‌డబ్ల్యూఎస్ వీరన్న, సూపర్‌వైజర్లు, ఎఫ్‌సీమా, ఏఎన్ఎంలు, జెస్సీకా, మాధవి, జయమ్మ, రాజు, ఆశావర్కర్లు, వైద్యసిబ్బంది, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పిడిఎస్‌యు రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

*నర్సంపేట, అక్టోబర్ 31, (ప్రభాతవార్త)*

నవంబర్ 4, 5, 6న జరిగే పిడిఎస్‌యు రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ స్థానిక నర్సంపేటలోని ప్రజ్ఞ జూనియర్ కళాశాలలో వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా రాజనీతి శాస్త్రం ఉపన్యాసకులు సంబరాతి మల్లేష్, జిల్లా నాయకులు గుర్రం అజయ్ మాట్లాడుతూ విద్యారంగ పరిరక్షణ కోసం, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం, శాస్త్రీయ విద్య సాధన కోసం, లంపెన్ గ్యాంగుల ఆగడాలపై ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ప్రగతిశీల ఉద్యమాల వెల్లువ సృష్టించిన కామ్రేడ్ జార్జ్ రెడ్డి నేటి విద్యార్థులకు, యువతకు స్ఫూర్తి కావాలని ఘనంగా పిడిఎస్‌యు రాష్ట్ర మహాసభలను నిర్వహించాలని ఈ సందర్భంగా నవంబర్ నెల 4న వేలాది మంది విద్యార్థులతో పిడిఎస్‌యు బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎందుకంటే దేశంలో బ్రిటీష్ వారు ప్రవేశపెట్టిన మెకాలే విద్యా విధానం స్థానంలో శాస్త్రీయ విద్యా విధానం స్థాపించాలని, దోపిడీ-పీడన, అంటరానితనం, ఆర్థిక అసమానతలు లేని సమాజం రావాలని మహోన్నతమైన వ్యక్తి కామ్రేడ్ జార్జ్ రెడ్డి అని గుర్తు చేశారు. ఉస్మానియా యూనివర్సిటీలో 1970 దశకంలో న్యూక్లియర్ ఫిజిక్స్ గోల్డ్‌మెడల్ సాధించి వేలాది మంది విద్యార్థులకు మార్గదర్శకుడుగా నిలిచాడని వారు గుర్తు చేశారు. ఇవిటీజింగ్, ర్యాగి ంగ్‌లకు, మత ఛాందసవాద భావజాలానికి వ్యతిరేకంగా విద్యార్థులకు కూడగట్టి, జీనా హైతో మర్ నా సీఖో కదం కదం ఫర్ లడ్ నా సికో అనే నినాదాన్ని ఇచ్చి ఆంధ్ర రాష్ట్ర విద్యార్థి లోకాన్ని వెన్ను తట్టి లేపి దేశంలోని విద్యార్థుల మెదళ్లలో ప్రగతిశీల భావాలు వెదజల్లారని వారు జార్జిరెడ్డిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా నాయకులు ఆబర్ల మౌనిక, శాంతి విక్రమ్, వినయ్, ప్రణయ్, శ్రీనివాస్, చరణ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## జోడో యాత్రకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

*చెన్నారావుపేట, అక్టోబర్ 31, (ప్రభాతవార్త)*

కాంగ్రెస్ యువ నేత రాహుల్‌గాంధీ సారథ్యంలో చేపట్టిన జోడో యాత్రలో పాల్గొనేందుకు మండలం నుండి ఆ పార్టీ శ్రేణులు సోమవారం తరలివెళ్లారు. ఏఐసిసి సభ్యులు, మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు మండల కమిటీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాల నుండి నాయకులు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. ఆయా గ్రామాల్లో జెండాలు ఊపి ర్యాలీగా నినాదాలు చేసుకుంటూ తరలివెళ్లారు. అలాగే భారత మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకల సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. వెళ్లిన వారిలో జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యాకయ్యగౌడ్, మండల ప్రధాన కార్యదర్శి సదయ్య, ఉపాధ్యక్షులు రమేష్‌యాదవ్, ఇంద్రసేనారెడ్డి, ఆవుల రాములు, కిసాన్, మైనార్టీ, ఎస్టీసెల్ మండల బాధ్యులు సంపత్‌రెడ్డి, అమిరోద్దిన్, వీరన్ననాయక్, సర్పంచ్‌లు సిద్దెన రమేష్, తప్పెట రమేష్, భాస్కర్, భద్రు తదితరులు పాల్గొన్నారు.

**దుగ్గొండిలో....**

కాంగ్రెస్ జాతీయ నాయకులు రాహుల్‌గాంధీ చేపట్టిన కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు భారత్ జోడో యాత్రకు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు దుగ్గొండి మండలం గిర్నిబావి నుండి భారీగా తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఎర్రల్ల బాబు, సర్పంచ్ హింగోలి రాజేశ్వర్‌రావు, నాయకులు వలుసల రాంమూర్తి, చెనూ్నరి కిరణ్ రెడ్డి, నరిగె ప్రవీణ్, జంగిలి రవి, దంజ్యానాయక్, వెంకటేశ్వర్లు, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు నిత్యం పౌష్టికాహారాన్ని అందించాలి

*చెన్నారావుపేట, అక్టోబర్ 31, (ప్రభాతవార్త)*

విద్యార్థుల యొక్క సంపూర్ణ ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని నిత్యం వారికి పౌష్టికాహారాన్ని అందించాలని మండల నోడల్ అధికారి సృజన్‌తేజా అన్నారు. మండలంలోని ఖాదర్‌పేట అక్కల్‌చెడ గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలను సోమవారం సందర్శించారు. ఆయా పాఠశాలలో రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించారు. అలాగే మన ఊరు మనబడి పనులు ఎలా చేస్తున్నారో పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజన వంట శాల వద్దకు వెళ్లి ఎలాంటి పౌష్టికాహారం అందిస్తున్నారో తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యవంతులుగా ఉంటేనే చదువుల్లో రాణిస్తారన్నారు. ఇందుకోసం ప్రభుత్వం నిర్దేశించిన మెను ప్రకారం భోజనం ఇవ్వాలన్నారు. అంతేగాక భోజన శాల వద్ద పరిశుభ్రత పాటించడం ఎంతో ముఖ్యమన్నారు. కాగా తొలిమెట్టు కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా చూడాలన్నారు. నేటి నుండి ఎఫ్ఎ వన్ పరీక్షలు షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కట్టస్వామి, ఎల్లయ్య, ఉపాధ్యాయులు సురేందర్, కుమారస్వామి, కిషోర్, హరి, మేసేంజర్ యాదగిరి, తదితరులు ఉన్నారు.



## ప్రైవేటు ఆసుపత్రుల్లో శ్రమదోపిడిని నియంత్రించాలి

*నర్సంపేట, అక్టోబర్ 31, (ప్రభాతవార్త)*

ప్రైవేటు ఆసుపత్రుల్లో కాంపౌండర్స్, స్టాఫ్ కార్మికుల శ్రమదోపిడిని నియంత్రించాలని టిఆర్ఎస్‌కెవి జిల్లా నాయకులు పాలడుగుల రమేష్ అన్నారు. సోమవారం అందుకు సంబంధించిన వినతిపత్రాన్ని అడిషనల్ కలెక్టర్‌కు టిఆర్ఎస్‌కెవి ఆధ్వర్యంలో అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలోని ఉన్న అన్ని ప్రైవేటు హాస్పిటల్లో కార్మిక చట్టం ప్రకారం కాంపౌండర్స్‌కు, నర్సులకు ఇతర స్టాఫ్‌కు కనీస వేతనం ఇవ్వడం లేదని, జూనియర్స్‌కు మూడువేల నుంచి 4వేల వరకు ఇస్తున్నారని సీనియర్ కంపౌండర్స్‌కు, ల్యాబ్ టెక్నిషీయన్స్‌కు ఇతర బాయ్స్ థియేటర్ ఇంచార్జిలకు 10వేలకు మించి ఇవ్వడం లేదని తెలిపారు. లేబర్ చట్టం ప్రకారం కనీసం వేతనం గ్రేడ్ఏ పద్దతిలో 21, 650 ఇతర గ్రేడ్‌సీ కేటగిరిలో 18600 చొప్పున ఇవ్వాలని నిబంధనలు ఉన్న వాటిని పట్టించుకోకుండా కార్మికులను శ్రమదోపిడికి గురి చేస్తున్నారని అలాగే పని గంటలు నిబంధనలు ఉల్లంఘించి 12గంటలు పని చేయించుకుంటున్నారని ఆరోపించారు. తక్షణమే నర్సంపేట పట్టణంలో ఉన్న ప్రైవేటు హాస్పిటల్‌లపై చర్యలు తీసుకోవాలని హాస్పిటల్ సిబ్బందికి లేబర్ చట్టాలు అమలు చేయాలని మౌళిక సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు శ్రీనివాస్, రాజేందర్, కర్ణాకర్, శ్యాంసుందర్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌పాలనలోనే పేదలకు న్యాయం

**- నేటి బహిరంగసభను విజయవంతం చేయండి**

**- పేదల కష్టాలు తెలుసుకునేందుకే భారత్‌జోడో యాత్ర**

**-మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ సభ్యులు కొమ్మూరిప్రతాప్‌రెడ్డి**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:*

పేదల కష్టసుఖాలను తెలుసుకునేందుకు కాశ్మీర్‌నుంచి కన్యాకుమారి వరకు రాహుల్‌గాంధీ భారత్‌జోడో యాత్ర చేపడుతున్నారని మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ సభ్యుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. జనగామ జిల్లాకేంద్రంలోని సిద్దిపేట రోడ్డులోగల నివాసంలో ఇందిరగాంధీ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన తదుపరి పేదల గురించి ఆలోచించి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్‌దేనని అన్నారు. కాంగ్రెస్‌పాలనలోనే పేదలకు న్యాయం జరిగిందన్నారు. దేశంకోసం ప్రాణాలు త్యాగం చేసిన కుటుంబం గాంధీ కుటుంబం అని, పేదల కష్టసుఖాలు తెలుసుకునేందుకుగాను కాశ్మీర్‌నుంచి కన్యాకుమారి వరకు రాహుల్‌గాంధీ భారత్‌జోడోయాత్ర చేపట్టారన్నారు. నేడు మంగళవారం హైదరాబాద్ సెక్రెటేరియేట్ సమీపంలోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద రాహుల్‌గాంధీ నిర్వహించే బహిరంగసభకు పెద్దఎత్తున వాహనాలలో జనాలను తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు, సభకు భారీగా ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. అబద్దపు వాగ్దానాల్లో టీఆర్ఎస్ నెంబర్ వన్ అని, రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నియంత పాలన సాగిస్తున్నారని విమర్శించారు. పాతహామీలను అమలుచేయకుండా కొత్తహామీలు ఇస్తూ ప్రజ లను మభ్యపెడుతున్నారని అన్నారు. అలాగే బీజేపీ మత విద్వేషాలు రెచ్చగొ డుతుందని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరును ప్రజలు గమని స్తున్నారని త్వరలోనే వారికి గుణపాఠం చెబుతా రన్నారు. సమావేశంలో మాజీ కౌన్సిలర్‌ఆకుల వేణుగోపాల్, ఆలేటి సిద్దిరాములు, బొట్ల నర్సింగరావు, మాజీ జడ్పీటీసీ గాదె మోహన్‌రెడ్డి, సింగిల్‌విండో మాజీ చైర్మన్ జిల్లెల్ల సిద్దారెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ కామిడి జీవన్‌రెడ్డి, నల్లగోని బాలకిషన్, లింగాల నర్సిరెడ్డి, నాగంపల్లి శ్రీనివాస్, మోహన్‌రెడ్డి, సిద్దులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ బలోపేతం కోసమే రాహూల్‌గాంధీ యాత్ర

**-బీజేపీ, టిఆర్ఎస్‌లను మునుగోడులో బొంద పెట్టడమే**

**-గ్రామస్థాయి నుండి జోడో యాత్ర ఢిల్లీదాక సాగే**

**-మండల కమిటీ నాయకులు భారీగా తరలి వచ్చెను**

**-కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని జోష్యం**

*తాడ్వాయి, ప్రభాతవార్త :*

కాంగ్రెస్ బలోపేతం కోసమే రాహుల్‌గాందీ జోడోయాత్ర ప్రారంభించారని, తాడ్వాయి మండలం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారని, మండల కమిటీ ఆధ్వర్యంలో ఈ జోడోయాత్ర సోమవారం ప్రారంభించారు. తాడ్వాయిలోని మేడారం అర్చిగేట్ నుండి జెండాలు చేతబూని, నినాదాలు చేస్తూ పాదయాత్రను ప్రారంభించారు. మండల పార్టీ అధ్యక్షులు జాలపు అనంతరెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ బలోపేతం అవుతుందని, రాహుల్‌గాందీ జోడోయాత్రతో అధికారంలోకి రావడం ఖాయమన్నారు. మండల పరిధిలోని నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు భారీగా తరలి వచ్చి అడవిశాఖ గెస్ట్‌హౌస్ వరకు భారీ ర్యాలీని నిర్వహించారు. దీంతో కాంగ్రెస్ పార్టీలో మళ్ళీ జీవసత్వాలు పొంజుకున్నాయి. మునుగోడు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రావడం ఖాయమని, బిజేపీ, టిఆర్ఎస్‌లను అక్కడి ప్రజలే బొందపెడతారని తెలిపారు. గ్రామస్థాయి నుండి జోడో యాత్ర ఢిల్లీ దాకా సాగుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో, కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కామవరం సర్పంచ్ రేగా కళ్యాణి, కాక రాజేందర్, కాక సాంబయ్య, పీ.సంపత్, గంగనబోయిన జగన్, పీరీల వెంకన్న, ముజాఫర్ హుస్సేన్, కోరి సతీష్, కామవరం నుండి నాయకులు, కార్యకర్తలు, కాటాపురం క్లస్టర్ నుండి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






## ఎస్సెస్సీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థికసాయం

*స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 31, ప్రభాతవార్త:*

ఎస్సెసీస్సీ ఫౌండేషన్ స్టేషన్‌ఘన్‌పూర్ వారి ఆధ్వర్యంలో బాధిత



కుటుంబానికి సోమవారం ఆర్థికసాయం అందచేశారు. డివిజన్‌కేంద్రానికి చెందిన పులి అంజమ్మ ఇటీవల అనారోగ్య కారణాలతో ఇటీవల మృతిచెందింది. ఆమెకు ఇద్దరు కుమార్తెలు రాజేశ్వరి,పద్మ ఉన్నారు. వీరిది నిరుపేద కుటుంబం కావడంతో విషయం తెలుసుకున్న ఫౌండేషన్‌సభ్యులు 50కేజీల బియ్యం, కొంత ఆర్థికసాయం అందచేశామని తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు రేండ్లసమ్మయ్య, చింత తిరుపతి, రాజారపు మహేందర్, తోట సురేందర్, బొడ్డు భాస్కర్, కొలిపాక నరేష్, తాళ్లపల్లి విజయ్, నక్కరవి పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యత ర్యాలీలో వరంగల్ ఏసిపి కె.గిరి కుమార్

*వరంగల్ క్రైం అక్టోబర్ 31ప్రభాతవార్త :*

సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినాన్ని పురస్కరించుకోని భారత ప్రభుత్వం జాతీయ సమైక్యత దినోత్సవాన్ని జరుపుకుంటున్న సందర్భంగా ఏవివి కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కొడిమాల శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో ఎన్‌వైకె,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పోచంమైదాన్ నుండి వెంకట్రామ జంక్షన్లోనీ సర్దార్ పటేల్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వరంగల్ ఏసిపి కతకోట గిరికుమార్ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదిన సందర్భంగా ప్రజల్లో జాతీయ సమైక్యత తీసుకువచ్చి ప్రజల్లో జాతీయ భావము పెంపోందించి దేశాభివృద్ధిలో యువతను భాగస్వామ్యం చేయడమే దీని ముఖ్య ఉదేశమని అన్నారు. కొడిమాల శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ ప్రజల్లో ముఖ్యంగా యువతలో జాతీయత, పమైక్యత సమగ్రతపై అవగాహన కలిగిస్తూ వారు చెడు ప్రవర్తన, చెడు వ్యసనాలకు లోను కాకుండా దేశ భక్తి జాతీయతపై మక్కువ కలిగే మంచి ప్రవర్తనతో దేశాన్ని ముందుకు తీసుకుపోయే బాధ్యతను తెలియజేయడమే ఈ ర్యాలీ యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువకేంద్రం కోఆర్డినేటర్ అన్వేష్, సీనియర్ వాలంటీర్ భరత్ వీర ఎన్సిసి మున్సిపల్ సిబ్బంది వాల్లంటీర్లు కార్తీక్, అధిత్య, అరుణ్, గులాం సదాఫ్, నవ్య, నిచ్చల, మౌనాక, రియాజ్, ఉమేష్, తదితరులు పాల్గొన్నారు.



# గరం గరంగా సర్వసభ్య సమావేశం

*ఐనవోలు,అక్టోబర్31,ప్రభాతవార్త*

అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేసి గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని ఎంపీపీ మార్నేని మధుమతి రవీందర్‌రావు,జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎంపీపీ మార్నేని మధుమతి అధ్యక్షనత జరిగిన మండల సర్వసభ్య సమావేశం గరం గరంగా సాగింది.సమావేశానికి మొత్తం 22 వివిధ శాఖలకుగాను 16శాఖలు హాజరయ్యాయి.ఈ సందర్భంగా డిప్యూటీ తహాశీల్దార్ రమేష్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 251మందిలబ్దిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులు వచ్చినట్లు తెలిపారు.రేషన్ డీలర్లు కొందరికి సన్న,దొడ్డు బియ్యం ఇవ్వడం వల్ల గొడవలు అవుతున్నాయని గర్మిళ్లపల్లి సర్పంచ్ గండి మల్లిక సభ దృష్టికి తీసుకురాగా ఐస్,ఫింగర్ ప్రింట్స్ రాక రేషన్‌కార్డుల నుండి నెంబర్ తొలగిపోవడం వల్ల ప్రతి నెల బియ్యం తీసులేక ఇబ్బందులు పడుతున్నారని పున్నేలు, కక్కిరాలపల్లి సర్పంచ్‌లు కత్తి దేవేందర్,కంజర్ల రమేష్ అన్నారు.ఈ-పాస్ విషయంపై సంబంధిత డిఎస్‌వోకు సమాచారం ఇస్తామని డిప్యూటీ తహాశీల్దార్ అన్నారు.దీనిపై ఎంపీపీ జోక్యం చేసుకొని రేషన్ డీలర్లకు ప్రజాప్రతినిధులంటే కనీస మర్యాద లేదని ఇష్టరీతిలో బియ్యం పంపిణీ చేస్తునా ్నరన్నారు.రెండు రోజుల్లో డీలర్లు ప్రజాప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయాలన్నారు.గ్రామ అభివృద్ధికి పిఆర్ ఏఈ భార్గవి అడ్డుపడుతుంది ఆఫీసర్‌రా లేక ప్రతిపక్ష నాయకురాల చెప్పాలని సర్పంచ్ బండిపర్వతాలు అన్నారు.రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత లోపం ఉన్నందున వర్క్ ఇనె ్స్పెక్టర్ ద్వారా ఆపడం జరిగిందని ఏఈ అన్నారు.సర్పంచ్ అని చూడకుండా కనీస మర్యాద కూడా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.కొద్ది సేపు ఇద్దరి మధ్య వివాదం జరిగింది.దీంతో ఎంపీపీ కల్పించుకొని పై అధికారివై ఉండి ఎందుకు వెళ్లి వెరిఫికేషన్ చేసుకోలేదని డిఇని ప్రశ్నించారు.అధికారులందరు ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వకుండా గ్రామాలకు వచ్చి వెళ్తు నచ్చిన రీతిలో వ్యవహరిస్తున్నారని ఎంపీపీ అన్నారు.అధికారులు ఇష్టరాజ్యంగా చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదని ఘాటుగా వ్యాఖ్యానించారు.కొత్త పెన్షన్ల కార్డులు వచ్చి మళ్లీ రిటర్ ్న వెళ్లాయని సర్పంచ్ కంజర్ల రమేష్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు సభ దృష్టికి తీసుకొచ్చారు.ఎలాంటి ఉద్దేశ పూర్వకంగా అపలేదని ఫోర్ వీల్లర్ వాహనం,భూమి ఉన్న వారికి పెన్షన్ ఆగినట్లు ఎంపీడీవో వెంకటరమణ చెప్పారు.పనులు చేయమని అధికారుల ఒత్తిడి ఉంది దానికి తగినట్టుగా బిల్లులు సకాలంలో రాకా ఇబ్బందులు పడుతున్నప్పటికీ అధికారులు దృష్టి సారించడం లేదని సర్పంచ్‌లు కంజర్ల రమేష్,బండి పర్వతాలు అన్నారు.మండలంలో మొత్తం 923 స్వయం సహయక సంఘాలు ఉండగా 17గ్రామాల్లో 36వివోలు పని చేస్తున్నాయని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్ద ఏపిఎం రాజ్‌కుమార్ తెలిపారు.868 సంఘాలకు టార్గెట్‌గా రూ.40కోట్ల 80లక్షలు ఇవాల్సి ఉండగా ఈ నెల వరకు రూ.30కోట్ల 90లక్షలకు చేరుకుని జిల్లాలో రెండవ స్దానంలో నిలవడం జరిగిందన్నారు.ఇంచార్జ్ అధికారులకు పర్మినెంట్ బాధ్యతలు ఇవ్వాలని సర్పంచ్‌లు ఎంపీపీకి వినతిపత్రం అందజేశారు.ఈ విషయంపై వనమాలకనపర్తి ఎంపీటీసీ మెరుగు రాజేందర్ తీర్మాణించగా తాటికాయల రమేష్ బలపర్చారు.దీనిని సభ అధ్యక్షులు అమోదించారు.ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ తంపుల మోహన్,ప్రజాప్రతినిధులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# బెల్టుషాపు నిర్వహిస్తే రూ.1లక్ష జరిమాన

## 6నెలలు జైలుకు,బెల్లం విక్రయిస్తే పిడియాక్టు కేసులు

## మద్యం ఎమ్మార్పి ధరకంటే ఎక్కువ విక్రయిస్తే లైసెన్సు రద్దు

### జిల్లా ఎక్సైజ్ సూపరిన్‌డెంట్ కిరణ్‌కుమార్



**మహబూబాబాద్,ప్రభాతవార్త**

జిల్లాలో గుడుంబా, బెల్లం, బెల్టుషాపులను, మద్యం ఎమ్మార్పి ధరకంటే ఎక్కువ విక్రయించడం వంటివాటిరి అరికట్టాలంటే ప్రజాప్రతినిధులు సహకారం అందిస్తే సాధ్యమౌతుందని జిల్లా ప్రోహిబిషన్, ఎక్సైజ్ సూపరిన్‌డెంట్ కిరణ్‌కుమార్ తెలిపారు. సోమవారం విలేరులతో మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న అక్రమ ఎక్సైజ్ వ్యాపారాలపై అసహనం వ్యక్తం చేస్తు,గతంలో కంటే ఎక్కువ స్థాయిలో గుడుంబా నియంత్రణకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి శని, ఆదివారాలతోపాటు ఇతరత్రా సెలవు దినాల్లో అక్రమంగా చేరవేస్తున్న బెల్లంపై ప్రత్యేక నిఘా పెట్టడం జరుగుతుందన్నారు.అక్రమ వ్యాపారాలకు నిలయంగా ఉన్న మరిపెడను సమస్యత్మకంగా గుర్తించి తగు చర్యలు తీసుకుంటామన్నారు.జిల్లాలో 1852 బైండోవర్ కేసులు చేయగా, 113కేసులు బుక్‌చేసి 19రిమాండ్‌కు తరలించామన్నారు. 30కేసుల్లో రూ.33లక్షలకు పైగా జరిమాన విధించామన్నారు. ఎమ్మార్పి ధరకంటే అధికంగా బ్రాండి షాపుల్లో విక్రయిస్తే లైసెన్సులు రద్దుచేస్తామన్నారు. జిల్లా కేంద్రంలో సైతం సమయానికి మించి వైన్సు నడిపితే చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజాప్రతినిధులు, ప్రజలు, యువకులు సహాకరించినట్లైయితే అన్ని అ క్రమవ్యాపారాలకు అడ్డుకట్ట వేయగలుగుతామన్నారు.

# టీఎస్ ఆర్‌టీసీ లాజిస్టిక్స్ పార్శిల్‌సేవల విస్తరింపు

**బచ్చన్నపేట,అక్టోబరు 31, ప్రభాతవార్త:**

ప్రతీ గ్రామానికి టీఎస్ ఆర్‌టీసీ లాజిస్టిక్స్, పార్శిల్ సేవల విస్తరింపు చేసినట్లు టీఎస్ ఆర్‌టీసీ లాజిస్టిక్స్ వరంగల్, ఖమ్మం జిల్లా అసిస్టెంట్ ట్రాన్స్‌పోర్ట్ మేనేజర్ ఎం.వేణుగోపాల్ అన్నారు. మండలకేంద్రంలో నీల మురళి నిర్వాహకుడిగా టీఎస్ ఆర్‌టీసీ పికప్, హోండెలివరీ సేవలను ప్రారంభించారు. ఈసేవల్లో భాగస్వాములు కావాలనుకునేవారు దరఖాస్తు చేసుకోవచ్చునని, పార్శిల్ సేవల ద్వారా వినియోగదారులకు మరింత చేరువయ్యేందుకు టీఎస్ ఆర్‌టీసీ కసరత్తు మొదలెట్టిందన్నారు. వేగంగా, భద్రంగా, చేరువగా అన్న లక్ష్యంతో ఈ సేవలను ప్రారంభించిన అనతికాలంలోనే ఆదరణ చూరగొందన్నారు. బస్ స్టేషన్లతోపాటు అధీకృత ఏజెంట్ల ద్వారా కొనసాగిస్తున్న పార్శిల్ సేవలు బుకింగ్/ డెలివరీ పాయింట్లనుంచే కాకుండా నేరుగా వినియోగదారులు ఇంటివద్దకే ఈసేవలను అందించేలా ప్రతిపాదనలను రూపొందించిందన్నారు. అందులో భాగంగా మొదటి, చివరి మైల్ కనెక్టివిటీని అందుబాటులోకి తీసుకరావానికి భాగస్వాములను ఆహ్వానిస్తోందన్నారు. రీజియన్లు, బస్‌డిపోలతో విస్తృత నెట్వర్క్ కలిగి ఉన్న టీఎస్ ఆర్‌టీసీ, వినియోగదారుల చెంతకే హోండెలివరీ, హోం పికప్ సదుపాయాలను ప్రారంభించాలని యోచిస్తోందన్నారు.




టీఎస్‌ఆర్‌టీసీతో చేతులు కలుపడానికి ఆసక్తి ఉన్నవారు ఎవరైనా ముందుకు రావచ్చునని ఆర్‌టీసీ సూచిస్తుందని, తక్కువ ఖర్చుతో ఎక్కువగా రవాణాసౌకర్యం కల్పిస్తుందని, తాజా కూరగాయలు, పండ్లు, నిత్యం రవాణా 15కిలోల వరకు 25మాత్రమే అని తెలిపారు. ప్రతీ మండలకేంద్రంలో బస్సు సర్వీసు గ్రామంలో పాయింట్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజినల్ మార్కెట్ ఎగ్జిక్యూటీవ్ బి.శ్రీధర్, జనగామ డిపార్ట్‌మెంట్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటీవ్ కె.అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# సారూ.. నాపెన్షన్ డబ్బులు ఎవరు తీసుకుంటున్నారు..?





**బచ్చన్నపేట,అక్టోబరు 31, ప్రభాతవార్త:**

సంక్షేమ చర్యలు, సామాజిక భద్రత వలయ వ్యూహంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం పేదలందరికి గౌరవ దృష్టితో జీవితాన్ని దక్కించుకునే ఆసరా పెన్షన్లను ప్రవేశపెట్టింది. ఆసరా పెన్షన్ పథకం ముఖ్యంగా వృద్ధాప్యం, బలహీనమైన సమాజంలో అత్యంత హాని విభాగాలు రక్షించడానికి ఉద్దేశించబడింది. ప్రజలు, పెరుగుతున్న వయస్సుతో జీవనోపాధి మార్గాలను కోల్పోయింది. రోజు కనీస అవసరాలకు మద్దతుకోసం రోజువారి కనీస అవరాలు ఒక జీవితం, సామాజిక భద్రత. ఆసరా పెన్షన్ అనేది తెలంగాణ ప్రభుత్వంచే పింఛన్ పథకం, ఇది వృద్ధులకు, వితంతువులు, శారీరక వికలాంగులకు,బీడీ కార్మికులకు ఒక సంక్షేమ పథకం, పక్కదారిపట్టినట్లు కనిపిస్తుంది. కొత్తగా పెన్షన్ వచ్చి అసలు గుట్టు బయటపెట్టడంతో అధికారులు తలలుపట్టుకుంటున్నారు. ఇందులో

### కొత్తపెన్షన్ గట్టు రట్టుచేసింది

మా పొరపాటు లేదని చేతులు దులుపేసుకుంటున్నారు. అసలు విషయానికి వస్తే మండలంలోని బసిరెడ్డిపల్లి గ్రామానికిచెందిన కుక్కసావు పద్మకు 2022 ఆగస్టులో కొత్తగా బీడీ కార్మికురాలు పెన్షన్ మంజూరైంది. ఇక్కడ అసలు కథ మొదలైంది. నాకుకొత్తపెన్షన్, పాత పెన్షన్ వచ్చింది అప్పటి నుంచి ఇప్పటివరకు నాకు డబ్బులు ఇవ్వడంలేదని పద్మ ఆరోపిస్తుంది. కొత్తపెన్షన్‌కాదు నాది పాతపెన్షన్ నాకు బీడీ కార్మిక పెన్షన్ నా వేలి ముద్ర లేకుండా పెన్షన్ డబ్బులు స్వాహా చేశారని ఆరోపించారు. బసిరెడ్డిపల్లి గ్రామపంచాయతీలో ఆగస్టు 2022వ సంవత్సరం వరకు బసిరెడ్డిపల్లి గ్రామంలో తన వేలిముద్ర ప్రమేయం లేకుండా పెన్షన్ డబ్బులు ఎవరుడ్రా చేశారని, తన పెన్షన్ డబ్బులు స్వాహాచేసిన సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటు తన పెన్షన్ డబ్బులు తనకు ఇప్పించాలని పద్మ ఆవేదన వ్యక్తంచేస్తూ తెలిపింది.

# కల్తీ వరి విత్తనాలతో నష్టపోయిన రైతులు

## న్యాయం చేయాలంటూ రైతుల ఆందోళన





**నర్సంపేట, అక్టోబర్ 31, ప్రభాతవార్త**

నకిలీ వరి విత్తనాలతో నష్టపోయిన రైతులు తమకు న్యాయం చేయాలంటూ సోమవారం పట్టణంలోని సాయికృష్ణ విత్తన ఎరువుల షాపు ముందు ప్రధాన రోడ్డుపై ఆందోళన నిర్వహించారు. వివరాలు ఈవిధంగా ఉన్నాయి. మండలంలోని బుచ్చినాయక్‌తండాకు చెందిన బానోతు లాలు మూడు ఎకరాలు, మూడు రవి మూడు ఎకరాలలో వరి పంట వేయడానికి పట్టణంలోని సాయికృష్ణ సీడ్స్ షాపు నుండి కిరణ్మయి 1262 కంపెనికి చెందిన విత్తనాలను 25 కిలోల బ్యాగును 950కి కొనుగోలు చేశారు. వీరితో పాటు ఇదే తండాకు చెందిన సుమారు 15మంది రైతులు సైతం విత్తనాలను వాడారు. నాటు వేసిన తర్వాత పంట ఏపుగా పెరిగినప్పటికి ఏమాత్రం గొలుసులు వేయలేదు. దీంతో భాదిత రైతులు సంబందిత వ్యవసాయ అధికారికి ఫిర్యాదు చేశారు. షాపు యజమానికి సైతం పలుమార్లు ఫిర్యాదు చేసి కంపెని యజమానిని రప్పించాలని కోరినప్పటికి పట్టించుకోలేదు. ఒకో క్క రైతు ఇప్పటి వరకు ఎకరాకు రూపాయలు 20వేల నుంచి 25వేల పెట్టుబడి పెట్టామి కొంత మంది రైతులు భూమి కౌలుకు తీసుకొని కౌలు చేసి తీవ్రంగా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. అటు అధికారులు కంపెని యజమానులు స్పందించకపోవడంతో ప్రధాన రహదారిపై బైఠాయించి షాపు ముందు ఆందోళన చేయగా స్థానిక ఎస్‌ఐలు సురేష్, లక్ష్మిలు ఆందోళన కారులను శాంతింప చేసి పోలీస్టేషన్‌కు తీసుకుపోయారు. సంబందిత షాపు యజమానులతో పాటు కంపెనిపై ఫిర్యాదులు తీసుకొని న్యాయం చేస్తామని హామి ఇవ్వడంతో రైతులు శాంతించారు.

# గిరిజనుల సమస్యలు పరిష్కరించాలి

## అధికారులను ఆదేశించిన పీవో

## సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయ సాధనకు కృషి చేద్దాం






**ఏటూర్‌నాగారం,అక్టోబర్ 30,ప్రభాతవార్త:**

స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గిరజన దర్బార్‌లో గిరిజనుల నుంచి పలు వినతులను ప్రాజెక్టు అధికారి అంకిత్ స్వీకరించారు. అనంతరం పీఓ అంకిత్ మాట్లాడుతూ గిరిజనుల నుంచి వచ్చిన దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించాలని వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. అంతకు ముందు సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుక సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుడు,ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరం కృషి చేద్దామంటూ వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో పాటు పీవో ప్రతిజ్ఞ చేశారు. అనంతరం వర్ధన్నపేట గ్రామానికి చెందిన నిరుపేద గిరిజనులైన మాస్టర్ భానోత్ ప్రసాద్ తండ్రి రమేష్ మరియు బొల్టికొండ గ్రామానికి చెందిన మాలోత్ శేఖర్ తండ్రి కిషన్ మలేషియాలో జరిగే కరాటే పెటీలలో పాల్గొనేందుక ఒకొక్కరికీ ట్రైబల్ రిలీఫ్ ఫండ్ ద్వారా రూ. 20 వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. చిట్యాల గ్రామానికి చెందిన మహిళా రైతులు గిరి వికాస్ పథకం ద్వారా వ్యవసాయ బోరు బావి మంజూరు చేయాలని పీవోకు వినతిపత్రం అందజేశారు. వెంకటాపురం మండలం ఎదిర గ్రామానికి చెందిన యువకులు తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన ఎ స్ఐ, కానిస్టేబుల్ ప్రిలిమినరీ ఫలితాలలో ఉత్తీర్ణులైనామని ఏజెన్సీ సర్టిఫికెట్లు ఇప్పించాలని వినతిపత్రం అందజేయడం జరిగింది. తెలంగాణ ఆదివాసీ టీచర్స్ పెడరేషన్ ఆధ్వర్యంలో బేటీ పడావో... బేటీ బచావో ఆశ్రమ పాఠశాలలో కరాటే శిక్షణ అందించాలని వినతిపత్రం అందజేశారు. ఆకులవాని ఘన్‌పూర్ కు చెందిన బ్విస్కుల లక్ష్మి భర్త రాజన్న ట్రైబల్‌వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలుర జూనియర్ కళాశాలలో నా భర్త 2003 నుంచి 2021 వరకు కాంట్రాక్టు పద్ధతిలో వంట మనిషిగా విధులు నిర్వహించి మరణించారని, ప్రస్తుతం కుటుంబం భారంగా ఉందని, కాంట్రాక్టు పద్ధతిలో నా భర్త పోస్టు ఇప్పించగలరని వినతిపత్రం అందజేసింది. చింతకుంట గ్రామానికి చెందిన కొమరం సమ్మక్క భర్త శ్రీనివాస్ వైద్య ఖర్చుల నిమిత్తం ట్రైబల్ రిలీఫ్ ఫండ్ ఇప్పించాలని కోరుతూ వినతిపత్రం అంజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీవో వసంతరావు, డీడీ పోచం, పీహెచ్‌వో రమణ, ఆర్‌సీఓ రాజ్యలక్ష్మి, జీసీసీ డిఎం ప్రతాప్‌రెడ్డి, ఆర్టీ కల్చర్ ఆఫీసర్ భారతి, ఏవో దామెదర్‌స్వామి, మేనేజర్ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బల్దియా ప్రజావాణిలో ప్రజల నుంచి వెల్లువెత్తిన వినతులు

## అధికారుల నిర్లక్ష్యం.. వినతుల పరిష్కారం శూన్యం..



ప్రభాతవార్త, పోచమ్మమైదాన్

గ్రేటర్‌వరంగల్ మహానగరంలో సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ విభాగాల అధికారులు పాల్గొని ప్రజల నుంచి పెద్ద ఎత్తున వినతులు స్వీకరించడం జరిగింది. ఫిర్యాదుల వివరాల్లోకి వెళితే ఇంజనీరింగ్ విభాగం 16, మంచినీటి సరఫరా విభాగం 3, టౌన్ ప్లానింగ్ విభాగం 29, పన్నుల విభాగం 6, ప్రజారోగ్య, శానిటేషన్ విభాగం 9, ఉద్యానవన విభాగం నుంచి 1 మొత్తం 64 విభాగాల వారిగా అధికారులు ప్రజల నుంచి అందుకున్న వినతుల వివరాలను వెల్లడించారు. ప్రతి సోమవారం బల్దియా కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణిలో ప్రజల నుంచి అనేక ఫిర్యాదులు అందుతున్నప్పటికీ సంబంధిత అధికారులు ప్రజలు ఆశించిన స్థాయిలో పరిష్కారాలు చూపడం లేదని ముఖ్యంగా టౌన్ ప్లానింగ్ విభాగం నుంచి నగరంలో అనధికారిక నిర్మాణాలు, పర్మిషన్ లేని నిర్మాణాలతో పాటు ఇండ్ల నిర్మాణాల విషయంలోబాధితుల నుంచి ఫిర్యాదులు చేసిన సమస్యల పరిష్కారానికై అధికారులు చొరవ చూపడం లేదని బహిరంగ విమర్శలు వినిపిస్తున్నాయి. మరళ ఆ సమస్యలపై ఫిర్యాదు చేస్తున్నా ఫలితం మాత్రం శూన్యమని సమస్యలపై ప్రజలు సంబంధిత అధికారులను సంప్రదించగా వారు కింది స్థాయి సిబ్బందితో మాట్లాడిన వారు నెలల తరబడి కాలయాపనతో బల్దియా సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని నగర ప్రజలు సంబంధిత అధికారులను సంప్రదించగా వారు కిందిస్థాయి సిబ్బందితో మాట్లాడిన వారు నెలల తరబడి కాలయాపనతో బల్దియా సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని నగర ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా నగర మేయర్ కమీషనర్ చొరవ తీసుకొని సంబంధిత బల్దియా కార్యాలయానికి వచ్చిన ఫిర్యాదులు, బాధితుల సమస్యలపై అధికారులను సంప్రదిస్తున్నటువంటి ప్రజలకు అందుబాటులో ఉండి త్వరతిగతిన సమస్యలు పరిష్కారమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో అదదనపు కమీషనర్ రవీందర్ యాదవ్, డిప్యూటీ కమీషనర్లు అనిసుర్ రషీద్, జోనా శ్రీనివాసరెడ్డి, సీహెచ్‌ఓ శ్రీనివాసరావు, సిటీ ప్లానర్‌వెంకన్న, లక్ష్మీ, ఎంహెచ్‌ఓ డాక్టర్ రాజేష్, బయాలజిస్ట్ మాధవరెడ్డి, పలు విభాగాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

## పద్మశాలీలకు చెప్పిన క్షమాపనలో నిజాయితీ లేదు

మగ్గంపై కాలుపెట్టి తప్పు చేశానని క్షమాపణ చెప్పినట్టు లేదు... అధిస్థానం వాతలు పెట్టడంతో బలవంతపు క్షమాపణ చెప్పినట్టు ఉంది... కాళ్లు పెట్టి అపవిత్రం చేసిన మగ్గంపై గంగ నీల్లతో సంప్రోక్షణ చేసిన నేతలు...హుజురాబాద్ ప్రభారి, వరంగల్ తూర్పు బిజెపి ఇంచార్జి కుసుమ సతీఫ్ బాబు





వరంగల్ అక్టోబర్31 ప్రభాతవార:

వరంగల్ తూర్పు టిఆర్ఎస్ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ మునుగోడు ప్రచారంలో పద్మశాలీలు ఆత్మగౌరవం అయిన మగ్గంపై కాళ్లు పెట్టి అపవిత్రం చేసిన మగ్గాన్ని ఆదివారం హుజురాబాద్ ప్రభారి, వరంగల్ తూర్పు బిజెపి ఇంచార్జి కుసుమ సతీష్ బాబు ఆధ్వర్యంలో గంగాజలంతో సంప్రోక్షణ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే పద్మశాలీలకు సామాజిక మాధ్యమం ద్వారా చెప్పిన క్షమాపణలో నిజాయాతీ కాకుండా అహంకారం కనిపిస్తుందని అన్నారు. అదే నిబద్ధత ఉంటే బహిరంగంగా క్షమాపణ చేప్పోచ్చని, అందులో మగ్గంపై కాళ్లు పెట్టినందుకు క్షమాపణ చెప్పినట్లు లేదని పద్మశాలీలు బాధపడుతున్నారని క్షమాపణ చేప్పినట్టు ఉందని అన్నారు. అందుకె పవిత్రమైన మగ్గంపై గంగాజలంతో శుద్ది చేశామని, మునుగోడులో టిఆర్ఎస్‌కు పద్మశాలీలు ఓట్లు వేసే పరిస్థితులో లేరన్నారు. నిజాయితీకి నిలకడకు నిలువెత్తు రూపమైన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ యాదగిరిగుట్ట లక్ష్మి నరసింహస్వామి సాక్షిగా సవాలు విసిరి ప్రమాణం చేస్తే యాదగిరిగుట్ట ఆలయాన్ని సంప్రోక్షణ చేయాలని టిఆర్ఎస్ అధినేత అనడం ఆయన విజ్ఞాతకే వదిలేస్తున్నామని అన్నారు. చెప్పులతో యదాద్రిని ప్రర్యటించిన కేసీఆర్ హిందువులు, హిందూ ఆలయాల గునించి మాట్లాడే నైతిక హక్కు కోల్పోయారని అలాటింది మాటపై నిల్చున్న బండి సంజమ్ ఆలయానికి వస్తే సంప్రోక్షణ చేయాలనడం హస్యాస్పదం అన్నారు. సంప్రోక్షణ మాటకు వస్తే కేసీఆర్ కుటుంబాన్ని కాదు టిఆర్ఎస్‌ను పూర్తింగా సంప్రోక్షణ చేయాలని అందుకు భూమిమీద గంగాజలాలు సరిపోవని అన్నారు. మునుగొడులో రాష్టంలో టిఆర్ఎస్ ను ముంచితేనే తెలంగాణకు నిజమైన సంప్రోక్షణ జరుగుతుందని అన్నారు.

## కలెక్టర్లకు వినతిపత్రం అందజేసిన బిఎన్ఆర్ కెఎస్ నాయకులు

### కార్మిక సంఘాల సంక్షేమ హక్కులకై న్యాయ పోరాటం చేస్తాం.. కార్మికలోకమే దేశానికి రాష్ట్రానికి సట్టుకొమ్మలు.. ఉమ్మడి జిల్లాల నాయకులు చిలువేరు రాజేందర్, మూల వీర నర్సింహులు

మామునూర్ అక్టోబర్ 31ప్రభాలవార్త:

కార్మిక లోకమే దేశానికి రాష్ట్రానికి పట్టుకొమ్మలని, భవన నిర్మాణ రంగాల కార్మిక హక్కులకై న్యాయ పోరాటం చేస్తామని ఉమ్మడి జిల్లాల నాయకులు చిలువేరు రాజేందర్, మూల వీర నర్సింహులు అన్నారు. బి.ఎం.ఆర్.కె ఎస్ సంఘం అధ్వర్యంలో సోమవారం బైక్ ర్యాలీ నిర్వహించిన అనంతరం వరంగల్, హన్మకొండ జిల్లా అధ్యక్షులు చిలువేరు రాజేందర్, మూల వీరనర్సింహులు రాష్ట్ర కార్యధర్శి వేములకొండ సంపత్‌లు జిల్లా కార్మిక నాయకుల తో కలిసి కలక్టర్‌కు వినతి పత్రం అందించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు తమ కష్టానికి ఫలాలు పొందలేక పోతున్నారని దానికి కారణం ఆన్‌లైన విధానం అని అన్నారు. 55సంవత్స రాల కార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పన సొంత ఇంటి నిర్మాణం లక్ష బైక్‌లకంటే ఎక్కువ ఇవ్వాలని మరణ బీమ పెంచాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులను హరించకూడదని డిమాండ్ చేశారు. లేబర్ కార్యాలయంలో బోకర్ల ప్రమేయం లేకుండా ఉన్నతాదికారులు పర్యవేక్షించాలని కార్మికుల భాధలు ప్రభుత్వం దృష్టికి తీసుకుకోపావాలని విజ్ఞప్తి చేశారు. వరంగల్ హన్మకొండ లేబర్ కార్యాలయాల్లో బ్రోకర్లదే ఇష్టారాజ్యం నడుస్తుందని కార్మిక నాయకులు ఆఫీస్ చుట్టూ తిరిగినా పనులు కాకపోవడం బాదాకరమైన విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రదాన కార్యదర్శి అజీమొద్దీన్, కోశాదికారి అంకమన రావు, జిల్లా ఉపాద్యాక్షులు పూసల సంపత్, బొంకూరి అయులయ్య, డివిజన్ అధ్యక్షుడు జి.నరేందర్, జావేద్ పాషా, కృష్ణ, నర్సింహులు, బాబు, రవి, రమేశ్, సతీష్, వెంకన్న, సదానందం, రంజిత్, పోషాలు, కుమార్, జిల్లా నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.





## యునెస్కో ఆధ్వర్యంలో గ్లోబల్ నెట్ వర్కింగ్ లెర్నింగ్ సిటీస్ వర్చువల్ సమావేశం

### పాల్గొన్న మేయర్, కమీషనర్

### జర్మనీ దేశం నుంచి వర్చువల్‌గా వర్క్స్ షాప్ నిర్వహించిన యునెస్కో ప్రపంచ వ్యాప్తంగా 77 దేశాల నుంచి 250 మంది మేయర్లు హాజరు

ప్రభాతవార్త, పోచమ్మమైదాన్

యునెస్కో ఆధ్వర్యంలో సోమవారం జర్మనీ దేశం నుంచి యునెస్కో గ్లోబర్ నెట్‌వర్కింగ్ లెర్నింగ్ సిటీస్ సభ్యులతో వర్చువల్‌గా నిర్వహించిన వర్క్ షాప్ సమావేశంలో వరంగల్ నుంచి నగర మేయర్ గుండు సుధారాణి, జీడబ్ల్యూఎంసీ కమీషనర్ పి. ప్రావీణ్య పాల్గొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా 77 దేశాల నుంచి సుమారు 250 మంది గ్లోబల్ నెట్‌వర్కింగ్ లెర్నింగ్ సిటీస్ సభ్యులైన మేయర్లు హాజరైన ఈ వర్క్‌షాప్‌లో ఇండియా నుంచి ముగ్గురు అందులో తెలంగాణ నుంచి ఒక్కరైన వరంగల్ మహా నగర మేయర్ గుండు సుధారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గతంలో సభ్యత్వం పొంది యున్న పలు దేశాలకు చెందిన నగరాల మేయర్‌లతో పాటు ఇటీవల కొత్తగా 14 నగరాలకు చోటు దక్కిన నేపధ్యంలో పాత మేయర్లు వారి అనుభవాలను వివరించగా, కొత్తగా ఎంపికైన నగర మేయర్లు వారు చేపట్టబోయే కార్యక్రమాల గురించి వివరించారు. ఈ సందర్భంగా వరంగల్ మహానగర మేయర్ ప్రధానంగా హెల్త్, వెల్ బీయింగ్ అంశాలపై మాట్లాడారు. ఈ సందర్భంగా వరంగల్ మహానగర మేయర్ మాట్లాడుతూ వరంగల్ మహా నగరానికి చోటు దక్కడం సంతోషదాయకం అని కృతజ్ఞతలు తెలుపుతూ తెలంగాణ రాష్ట్రంలో వర్కింగ్ రెండవ అతిపెద్ద, సాంస్కృతిక రాజధానిగా అర్హతలున్న నగరమని, 407.70 చదరపు విస్తీర్ణంతో, 8లక్షల 19వేల 406 జనాభా (2011 జనాభ గణన ప్రకారం) నివసిస్తున్నారని, ఆగ్రో బేస్ట్ ట్రేడింగ్ హబ్, టెక్స్‌టైల్ మిల్లులు, పార్కులు, ఎడ్యుకేషనల్ హబ్‌గా విస్తరిస్తూ జాతీయ గుర్తింపు పొందిన సంస్థలున్నాయని, నగరం యొక్క ఆర్థిక చోదకాలుగా, వారసత్వం, పర్యాటకంను అభివృద్ధి చేయడం జరుగుందన్నారు. ఇటీవల రామప్ప



ఆలయానికి యునెస్కో హెరిటేజ్ సిటీస్ ట్యాగ్‌లో చోటు దక్కిందని, రైలు జంక్షన్ గేట్‌వేగా పనిచేస్తు ఉత్తర భారతదేశం రైల్వేలకు, విమానాశ్రయాలకు మంచి కనెక్టివిటీ ఉందన్నారు. నగర వ్యాప్తంగా 15వేల 502 మహిళా సంఘాల (ఎస్. హెచ్. జీలు)లో లక్ష 70వేల మంది మహిళలు, పౌర సమస్యలను పరిష్కరించడం జరిగిందని చెప్పారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ నగరస్థాయి సలహా బృందాన్ని ఏర్పాటు చేసి అభివృద్ధి ప్రణాళికలు, వ్యూహాలు, పర్యవేక్షణ కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. గ్రేటర్ వరంగల్‌లో ట్రాన్స్ జెండర్లకు అనేక విధాలుగా ఉపాధి అవకాశాలు కల్పించామని, పిల్లలందరికీ ఉచిత విద్యతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జీవిత కాల, పనితీరును అభివృద్ధి చేస్తూ పర్యవేక్షించనున్నట్లు మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని ప్రజలను నేరుగా చేరుకునేలా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని, బల్దియాలో ఈ గవర్నెన్స్‌ని మెరుగుపరచడం కోసం తాజా ఐటీ , ఐసీటీ టెక్నాలజీలను వినియోగిస్తున్నట్లు ఈ సందర్భంగా మేయర్ వివరించారు.

## హసన్ పర్తి మండల కేంద్రంలో కొండచిలువ సంచారం

హసన్‌పర్తి అక్టోబర్31 ప్రభాతవార:

హసన్ పర్తి మండలం పెద్ద చెరువు కట్ట ప్రక్కన ఎల్లమ్మ దేవాలయం పక్కన గల తుంగలోంచి కొండచిలువలు చిన్న పిల్లలు పెద్దవి ఉదయం రాత్రి వేళల్లో గత రెండు రోజులుగా సంచరిస్తున్నాయని స్థానిక ప్రజలు భభాందోళనకు గురౌతున్నారు. నిత్యం యాదవనగర్ పరిసర ప్రాంతాల్లో ఇండ్లలోకి వస్తు కాలనీల్లో తిరుగుతాయని హన్మకొండ జిల్లా ఆటవీశాఖ అధికారులు వెంటనే వచ్చి కొండచిలువలను బంధించి పట్టుకోని పోయి ఆడవీలో విడిచిపెట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరుతున్నారు.



జనగామ వార్త



# ఇందిర వర్ధంతి సందర్భంగా పండ్లు పంపిణీ

*జనగామ టౌన్, అక్టోబరు 31, (ప్రభాతవార్త):*
మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 38వ వర్ధంతి సందర్భంగా జనగామ పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జనగామ జిల్లా ఆస్పత్రిలో పాలు, బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పీసీసీ సభ్యులు జనగామ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ భారతదేశం మొట్టమొదటి మహిళ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించి సమర్థవంతంగా నిర్వహించారు. గాంధీ సూత్రాలను అనుసరించి సామాన్యులకు అర్థమయ్యే రీతిలో పేదప్రజలకోసం 20సూత్రాలపథకం రూపొందించి వెట్టిచాకిరి చట్టవిరుద్ధమని ప్రకటించిందన్నారు. గరీబీ హటావో అనే నినాదం దేశంలో పేదరిక నిర్మూలనకోసం దీర్ఘకాలిక పథకాలు ప్రవేశపెట్టి దేశంలో పేదరికం తగ్గడానికి ముఖ్య కారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా నాయకులు కట్టకృష్ణ, రంగురవి, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి.మజీద్, జనగామ పట్టణ నాయకులు జాఫర్ షరీఫ్, మోర్తాల ప్రభాకర్, సుల్తాన్ గోవిందరెడ్డి, జనగామ నియోజకవర్గ సోషల్‌మీడియా కోకన్వీనర్ ఎండి. ఫయాజ్, జాయ మల్లేశ్, మహేశ్వరం శ్రీనివాస్, తాటి కనకస్వామి, చింత కింది నరేష్, శ్రీనివాస్, కొండ శ్రీనివాస్, సౌద మహేష్, మదురు రాజు, పులిగిల్ల శివయాదవ్, బెజాడి హరీష్, కసాని విజయ్ పాల్గొన్నారు.

**- పాలకుర్తిలో..:**
స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి ఇందిరగాంధీ దేశానికిచేసిన సేవలు చిరస్మరణీయమని మండలపార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో ఇందిరగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గరీబీహటావో అనేనినాదంతో ప్రజల్లో వెళ్లిందని, దేశంకోసం తన ప్రాణాలు అర్పించిన గొప్ప యోధురాలు అన్నారు. కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి గంగు కృష్ణమూర్తి, ఎస్సీసెల్ జిల్లా ఉపాధ్యక్షుడు జలగం కుమార్, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు గాదెపాక భాస్కర్, నాయకులు మల్లారెడ్డి, హరీష్, నీరటి చంద్రయ్య, భాస్కర్, సురేష్, మహేందర్, భాస్కర్, ఆదినారాయణ, గాదెపాక ఎల్లయ్య, శ్రీకాంత్, శ్రావణ్, సంపత్, ఎల్లయ్య, రవి, ఉమేష్, అనిల్, యాకన్న, రవి పాల్గొన్నారు.

**- బచ్చన్నపేటలో..:**
ఇందిరాగాంధీ 38వ వర్ధంతి సందర్భంగా మండలకేంద్రంలో పట్టణ అధ్యక్షులు మహాత్మాచారి ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు వంచ వెంకటరెడ్డి బీసీసెల్ జిల్లా ఉపాధ్యక్షులు చెరుకూరి శ్రీను, కాంగ్రెస్ నాయకులు పాల్గొని ఇందిర చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. భారతదేశం మొట్టమొదటి మహిళ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించి సమర్థవంతంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ గాంధీ సూత్రాలను అనుసరించి సామాన్యులకు అర్థమయ్యే రీతిలో పేదప్రజలకోసం 20సూత్రాలపథకం రూపొందించి వెట్టిచాకిరి చట్టవిరుద్ధమని ప్రకటించిందన్నారు. గరీబీ హటావో అనే నినాదం దేశంలో పేదరిక నిర్మూలనకోసం దీర్ఘకాలిక పథకాలు ప్రవేశపెట్టి దేశంలో పేదరికం తగ్గడానికి ముఖ్య కారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బొమ్మెర్ల వేణు, వందన, దాచెపల్లి రాజయ్య, నీల మల్లేశం, బొమ్మెనరాజయ్య, పెద్దటి యాదగిరి, యూసుఫ్, వెంకటేశం, మహేందర్, సిద్దులు, వెంకటేశం, భాస్కరాచారి, బాలరాజు, బాల్‌రెడ్డి పాల్గొన్నారు.



## ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులసంఘం జనగామ జిల్లా కమిటీ ఎన్నిక

### -అధ్యక్షులుగా ఎన్.మహేందర్‌రెడ్డి

### -ప్రధాన కార్యదర్శిగా పెద్దిహరిబాబు

*జనగామ, అక్టోబరు 31, (ప్రభాతవార్త):*
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జనగామ జిల్లా సమావేశం, ఎన్నికలు సోమవారం స్థానిక సిద్దిపేట రోడ్‌లోని ఓంసాయి



గార్డెన్స్‌లో నిర్వహించారు. ఈ ఎన్నికలలో జిల్లా అధ్యక్షులుగా ఎన్.మహేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పెద్ది హరిబాబుతోపాటు కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.





ఎన్నికలలో టీఎస్‌జీఆర్ఈఏ జనగామ, బచ్చన్నపేట, రఘునాథపల్లి, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి, లింగాలఘణపురం బాధ్యులు, శ్రీమహబూబ్‌రెడ్డి, శంకరయ్య, సోమయ్య, విజయకుమార్‌రెడ్డి, వెంకటయ్య, వీరయ్య, పూర్వజిల్లా అధ్యక్షులు సత్యనారాయణ, రామన్న, కార్యదర్శి బిక్షపతి, రాష్ట్ర బాధ్యులు యాదవరెడ్డి హాజరయ్యారు. ఎన్నికల నిర్వాహకులుగా యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మోహన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆనందం, ఎన్నికలను నిర్వహించారు. ఈసందర్భంగా ప్రధాన కార్యదర్శి పెద్ది హరిబాబు మాట్లాడుతూ జనగామ జిల్లా పెన్షనర్ల సమస్య సాధనకై, సంఘ అభివృద్ధికై కృషి చేస్తానని వాగ్దానం చేశారు.

## శివాలయాలలో వెలిగిన ఆకాశ దీపాలు

### - మహిళల ప్రత్యేక పూజలు

*రఘునాథపల్లి, అక్టోబరు 31, (ప్రభాతవార్త):*
ఎంతో విశిష్టత కలిగిన కార్తీకమాసం మొదటి సోమవారం పురస్కరించుకుని వివిధ ఆలయాల్లో పరమశివుడికి ప్రత్యేకపూజలు, అభిషేకాలు నిర్వహించారు. మండలకేంద్రంలో గల శ్రీ మహాదేవస్వామి దేవాలయంలో ఉదయం మహిళలు పెద్దఎత్తున ఆలయానికి చేరుకుని శివుడికి అత్యధిక భక్తిశ్రద్ధలతో ప్రత్యేకపూజలు నిర్వహించారు. అలాగే తులసిచెట్టుకు ప్రదక్షిణలు చేశారు. శ్రీభక్త మార్కండేయ ఆలయంలో శివనామస్మరణలతో మారుమోగాయి. ఆలయ పూజారి పిండిప్రోలు శ్రీనివాసశర్మ నేతృత్వంలో ప్రత్యేకపూజలు నిర్వహించి నైవేద్యాలను స్వామివారికి హారతి కర్పూరం వెలిగించి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ మహాదేవస్వామి ఆలయ కమిటీ చైర్మన్ కూరెళ్ల పెద్ద ఉపేందర్‌గుప్తా రేణుక దంపతులు, కూరెల్లి రాధకూరెల్లి, వాణి కూరెల్లి, ఉష, పల్లస్వప్న, మంజుల, పాల్గొన్నారు.



## ఎస్సీ,ఎస్టీలు వందయూనిట్ల రాయితీకి కులం సర్టిఫికెట్ ఇవ్వాలి

### - ఏఈ ప్రవీణ్‌కుమార్

*స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 31, (ప్రభాతవార్త):*
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ఎస్సీ,ఎస్టీలకు ఇచ్చినటువంటి వందయూనిట్ల విద్యుత్ వినియోగం రాయితీ కొరకు తమ కులం సర్టిఫికెట్ తప్పకుండా ఇవ్వాలని స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని శివునిపల్లి సెక్షన్ ఏఈ మంగళంపల్లి ప్రవీణ్‌కుమార్ సోమవారం తెలిపారు. శివునిపల్లి సెక్షన్‌పరిధిలోని 11గ్రామాలకు చెందిన ఎస్సీ, ఎస్టీలు తహసీల్దార్ ఇచ్చిన కులం సర్టిఫికెట్ మాత్రమే విద్యుత్ కార్యాలయంలో ఇవ్వాలని పేర్కొన్నారు. అదేవిధంగా స్థానిక ఎస్సీకాలనీలో 50 ఏళ్లుగా తొలగించని ఇండ్లపై నుంచి వెళ్లిన 11కేవీ విద్యుత్ వైర్లను తొలగించడం జరిగిందన్నారు. ప్రాథమిక పాఠశాలలోని 160కెవి ట్రాన్స్‌ఫార్మర్‌ను తీసి పాఠశాల బయట ఏర్పాటు చేయడం జరిగిందని, దానికి త్వరలో ఫెన్సింగ్ పూర్తిచేస్తామని ఏఈ ప్రవీణ్‌కుమార్ తెలిపారు.



## పాలకుర్తి సీఐగా బాధ్యతలు చేపట్టిన విశ్వేశ్వర్

*పాలకుర్తి, అక్టోబరు 31, (ప్రభాతవార్త):*
పాలకుర్తి సీఐగా డి.విశ్వేశ్వర్ సోమవారం బాధ్యతలను చేపట్టారు. గతంలో సీఐగా పనిచేసిన చేరాలు సాధారణ బదిలీలో భాగంగా ఎనుమాములకు వెళ్లడంతో నూతన సీఐగా విశ్వేశ్వర్ బాధ్యతలను చేపట్టారు. విశ్వేశ్వర్ ఎనుమాముల సీఐగా పనిచేసి పాలకుర్తికి బదిలీపై వచ్చారు.



## భారత్‌జోడో యాత్రలో భారీసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి

*బచ్చన్నపేట,అక్టోబరు 31, (ప్రభాతవార్త):*
తెలంగాణలో కొనసాగుతున్న రాహుల్‌గాంధీ భారత్‌జోడో యాత్ర హైదరాబాద్ నెక్లెస్‌రోడ్‌లో నేడు మంగళవారం చేరనున్న సందర్భంగా బచ్చన్నపేట మండలకేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్‌పార్టీ పట్టణ అధ్యక్షుడు మహాత్మాచారి మాట్లాడుతూ భారత్‌జోడో యాత్రకు బచ్చన్నపేట మండలం నుంచి కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు అధికసంఖ్యలో పాల్గొని యాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓబీసీసెల్ జనగామ జిల్లా వైస్ చైర్మన్ చెరుకూరి శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ జిల్లా నాయకులు భాస్కరాచారి, దాచెపల్లి రాజయ్య, నీల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



## నేటి నుంచి ఓపెన్‌స్కూల్ అడ్మిషన్లు

*జనగామ, అక్టోబరు 31, (ప్రభాతవార్త):*
తెలంగాణ ఓపెన్‌స్కూల్ (టీఓఎస్ఎస్) పదవ తరగతి, ఇంటర్మీడియట్ 2022-23 అడ్మిషన్లు గడువు నవంబరు 1నుంచి పదవ తేదీ వరకు ఇదే చివరి అవకాశమని జనగామ జడ్పీ(బాలుర) ధర్మకంచ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వర్గం ప్రకాష్ ఒక ప్రకటలో తెలిపారు. తెలంగాణ ఓపెన్‌స్కూల్ విధానంలో 2022-23సంవత్సరానికి గాను పదవ తరగతి, ఇంటర్మీడియట్ కోర్సులలో చేరుటకు స్పెషల్‌డ్రైవ్ నవంబరు 1 నుంచి 10వ తేదీవరకు అవకాశం కల్పించారన్నారు. పూర్తి వివరాలకు 8186937216 సెల్ నంబర్‌ను సంప్రదించాలన్నారు.

# పేదరికాన్ని నిర్మూలించిన ఘనత ఇందిరా గాంధీదే

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి**

**-ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు**



*కాటారం, అక్టోబర్ 31, ప్రభాతవార్త*

కాటారం మండలంలోని ధన్వాడ గ్రామంలో గల ఇందిరా గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం ఘనంగా నివాళులర్పించారు. ఇందిరా గాంధీ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ..ఉక్కు మహిళ, నారి శక్తిని ప్రపంచానికి తెలియజేసిన వీరవనితని, గరిభి హటావో దేశ్‌కా బచావో అనే నినాదంతో పేదరికాన్ని నిర్మూలించిన ఘనంగ ఇందిరా గాంధీదేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షతన చేపట్టిన తరువాత దేశంలో కూడు, గూడు, గుడ్డ లేని కోట్ల మంది భారత ప్రజానీకానికి భూములను పంచి, పట్టాలతో కూడిన ఇండ్లను కట్టించి భారత ప్రజల హృదయాలలో ఇందిరమ్మగా పేరొందిన గొప్ప మానవతావాది ఇందిరా గాంధీ నిలిచారని కొనియాడారు. ఈకార్యక్రమంలో ధన్వాడ ఎంపిటీసీ బోడ మమత-నరేష్, శంకరాంపల్లి, వీరాపూర్ సర్పంచ్‌లు అంగజాల అశోక్ కుమార్, వేమునూరి రమేష్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు గద్దె సమ్మిరెడ్డి, మాజీ ఎంపిపి బొడ్డు మల్లయ్య, నాయకులు బి.సురేందర్, వంశవర్ధన్ రావు, కుంభం రమేష్ రెడ్డి, చీమల వెంకటస్వామి, చీర్ల తిరుపతి రెడ్డి, బోడ నరేష్, కుమ్మరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దతూండ్ల టిఆర్ఎస్ మహిళ గ్రామ కమిటీ ఎన్నిక

*మల్హర్‌రావు, అక్టోబర్ 31, ప్రభాతవార్త*



మండలంలోని పెద్దతూండ్ల గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు పంతకాని చంద్రకళ ఆధ్వర్యంలో సోమవారం టిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జెడ్పీ ఛైర్మన్ పుట్ట మధు ఆదేశాల మేరకు పెద్దతూండ్లలో టిఆర్ఎస్ మహిళ గ్రామ కమిటీనీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా నల్లాల సునీత, ఉపాధ్యక్షురాలుగా నార భాగ్యలక్ష్మీ, పెండ్యాల శ్రీలత, ప్రధాన కార్యదర్శిగా ఇనుముల సుమలత, కోశాధికారిగా కుర్రి సుమలత, సంయుక్త కార్యదర్శులుగా బండ లతశ్రీ, ప్రచార కార్యదర్శిగా ఒరుగంటి సువర్ణ, కార్యవర్గ సభ్యులుగా జోడు పద్మ, రేగటి సుజాత, ఎండి షాకీనాబి, సుమలత, రాశీక, పవిత్ర, స్వరూప తదితరులను ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ విజయ-నాగేశ్వర రావు, గ్రామ అధ్యక్షులు నార రమేష్, నార సమ్మయ్య, మందపెల్లి శ్రీధర్, ఇనుముల సతీష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యత ప్రతిజ్ఞ

*కాటారం, అక్టోబర్ 31, ప్రభాతవార్త*

కాటారం మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో సోమవారం విజిలెన్స్ ఆవేర్‌నెస్ వీక్ సందర్భంగా ఎంపిడిఓ పెద్ది ఆంజనేయులు, కార్యాలయ సిబ్బంది అందరి చేత జాతీయ సమైక్యత ప్రతిజ్ఞ చేపించారు. ఈసందర్భంగా ఎంపిడిఓ ఆంజనేయులు మాట్లాడుతూ..దేశ ప్రజలందరూ ఒకే కుఊటంబంలో జీవిస్తూ జాతి సమైక్యతకు పునరంకితం కావడమే ఆయనకిచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిఓ ఆర్.ఉపేంద్రయ్య, ఏపిఓ ఎన్.వెంకన్న, సీనీయర్ అసిస్టెంట్ విద్యానాథ్, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, ఇజిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి పనులపై గ్రామ సభ

*పలిమెల(కాటారం), అక్టోబర్ 31, ప్రభాతవార్త*




పలిమెల మండలకేంద్రంలో సోమవారం ఉపాధి హమీ పనులపై 2022-23 సంవత్సరానికి గాను కొత్త పనులను గుర్తించుట కోసం పలిమెల, లెంకలగడ్డ గ్రామాల్లో గ్రామ సభను నిర్వహించారు. పంట కాలువల పూడికతీత, పాత కుంటలలో పైడకతీసి కట్ట వెడల్పు చేయుల, పొలాలకు వెళ్లే మట్టిరోడ్డు నిర్మాణం, ఫారం పండ్ నిర్మాన:, పశువుల షెడ్ నిర్మాణం పలు పనులపై ప్రజలు అధికారులకు తెలియజేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ జవ్వాజి పుష్పలత-తిరుపి, ఏపిఓ సునీత, ఎంపిడిఓ ప్రకాష్ రెడ్డి, ఇజిఎస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి దడిగెల శ్రీధర్ పాల్గొన్నారు.

## ఘనంగా పటేల్ జయంతి వేడుకలు

*మొగుళ్ళపల్లి, అక్టోబర్ 31, ప్రభాతవార్త*



మొగుళ్ళపల్లి మండలంలోని మొట్లపల్లి ఉన్నత పాఠశాలలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు వి.నరసింహ స్వామి మాట్లాడుతూ..సర్దార్ వల్లభాయ్ పటేల్ ఉక్కు సంకల్పం నేటి భారతవనికి మార్గదర్శమని,ఆలోచన,ఆచరణ,విజయం అనే సూక్తులను పూర్తిగా ఆచరించి విజయం సాధించిన గొప్ప మహనీయుడని కొనియాడారు. ఎన్‌సిసి అధికారి జి.రాజయ్య, ఉపాధ్యాయులు సంపత్ కుమార్, వీరయ్య, ఉమారాణి, రవిందర్, మధుసూదన్, రవి ప్రసాద్, శ్రీధర్ స్వామి, సిఆర్‌పి వసంత, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు ఇవ్వాలి

**-కేవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి మంద సంపత్**

**-కేవిపిఎస్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముట్టడి**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు ఇవ్వాలనే డిమాండ్‌తో కుల వివక్ష పోరాట సమితి(కేవిపిఎస్) జిల్లా అధ్యక్షుడు ఇసునం మహేందర్ ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ కార్యాలయం ముట్టడి ధర్నాను సోమవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కేవిసిఎస్ రాష్ట్ర కార్యదర్శి మంద సంపత్ హజరై మాట్లాడారు. హుజూరాబాద్ ఉప ఎన్నికల నేపథ్యంలో దళిత బంధు పథకాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి దళిత కుటుంబానికి అమలు చేస్తామని సిఎం హమీ ఇచ్చారని కానీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాయలంలోనే ఎంపిక చేస్తున్నారని అన్నారు. దీంతో అర్హులైన పేదలు, కూడు, గూడు, గుడ్డ లేనివారికి ఇవ్వకుండా కార్యకర్తలకు మాత్రమే ఇచ్చుకుంటున్నారని అన్నారు. జిల్లా అధ్యక్షుడు మహేందర్ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం దళితుల పట్ల ప్రేమతో దళితులు ఆర్థికంగా అభివృద్ధి చెంది ఆత్మగౌరవంతో జీవించాలనే ఉద్దేశ్యంతో దళితబంధె పథకం పెట్టి ఉంటే ఎంపిక ప్రక్రియ అధికారుల దాంవరా న్యాయబద్ధంగా జరుగాలని అన్నారు. అలా జరగని పక్షంలో కేవిపిఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు, ధర్నాలు చేపట్టి దళితులకు న్యాయం జరిగేంత వరకు పోరాడుతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో వారితో పాటు జిల్లా కార్యదర్శి గుర్రం దేవేందర్, జిల్లా కమిటీ సభ్యులు కొలుగూరి రవీందర్, కొరల్ల రజిత, సుమన్, దేవవందర్, శ్రీను పాల్గొన్నారు.




## స్వేచ్ఛ సమానత్వం కోసమే పౌరహక్కుల దినం

**-చిట్యాల జెడ్పీటీసీ గొర్రె సాగర్**

*చిట్యాల, అక్టోబర్ 31, ప్రభాతవార్త*



భారత రాజ్యాంగం చాలా గొప్పది. ప్రతి పౌరుడికి స్వేచ్ఛ సమానత్వం కల్పించబడిందని ఎంపిపి దావు వినోద, జెడ్పీటీసీ గొర్రె సాగర్, తాసీల్దార్ శ్రీనివాస్, ఎస్ఐ కృష్ణ ప్రసాద్, ఎంపిడిఓ రామయ్యాలు అన్నారు. మండలకేంద్రంలోని మహరాజుల కాలనీలో సర్పంచ్ ఆకుల రవీందర్ ఆధ్వర్యంలో పౌర హక్కులపై అవగాహన సదస్సును నిర్వహించారు. షెడ్యూల్ కులాలు, వెరుకబడిన తరగతులకు చెందిన మైనార్టీ, ఎస్టీ, గిరిజనులకు భారత రాజ్యాంగంలో రిజర్వేషన్‌లు కల్పించబడ్డాయని తెలిపారు. మహనీయుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చొరవతో ప్రతి పౌరుడికి స్వేచ్ఛ సమానత్వాలు కల్పించబడ్డాయని పేర్కోన్నారు. అస్పృశ్యత, అంటరానితనానికి దూరంగా నేడు సమాజం పయనిస్తుందని చెప్పారు. పౌర హక్కులను భారత రాజ్యాంగం కల్పించిన గొప్ప వరంగా అభివర్ణించారు. ప్రతి పౌరుడు తమ హక్కులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పుల్ల మల్లయ్య, ఎంపిటీసీ కట్కూరి పద్మ, ఎంపిఓ రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి రవి కుమార్, గ్రామస్థులు ఆరేపల్లి మల్లయ్య, జన్నె యుగేంధర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## బోర్లగూడెం టిఆర్ఎస్ మహిళ గ్రామ కమిటీ ఎన్నిక

**-అధ్యక్షురాలిగా బెల్లంకొండ లక్ష్మీ భవాని**

*మహముత్తారం, అక్టోబర్ 31, ప్రభాతవార్త*

టిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జెడ్పీ ఛైర్మన్ పట్టు మధు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా జెడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ ఆదేశాల మేరకు మహముత్తారం మండలంలోని బోర్లగూడెం గ్రామంలో బోర్లగూడెం గ్రామ మహిళ కమటిని ఎన్నుకున్నట్లు టిఆర్ఎస్ పార్టీ మహముత్తారం మండల మహిళ అధ్యక్షురాలు లింగమల్ల రమాదేవి తెలిపారు. గ్రామ అధ్యక్షురాలిగా బెల్లంకొండ లక్ష్మీ భవాని, ఉపాధ్యక్షురాలుగా పుల్యాల పుష్పలత, కార్యదర్శిగా ఆసంపెల్లి శైలజ, ప్రధాన కార్యదర్శిగా గుండాల సరితలను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈకార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కల్వచర్ల రాజు, యూత్ అధ్యక్షులు జైపాల్ నాయక్, బోర్లగూడెం సర్పంచ్ గంట వనజ-కొండాల్ రెడ్డి, ఉపసర్పంచ్ ఇనుముల సువర్ణ-మల్లేష్, అజ్మీర సుజాత, అజ్మీర ధరంసింగ్, సాంభరాజు, చంద్రయ్య, జాగరి మల్లేష్, ఇనుముల శ్రీరామ్, వావిళ్ల చంద్రయ్య, మేడిపల్లి సతీష్, మాజీ సర్పంచ్‌లు బైరి కొమురయ్య, మాదరి సమ్మయ్యలు, నాయకులు లావుడ్యా రాజారాం, మాదరి స్వామి, గుండాల రాజయ్య, పుల్యాల పోషయ్య పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు

*మహముత్తారం, అక్టోబర్ 31, ప్రభాతవార్త*



భారతదేశాన్ని అభ్యున్నతి వైపు అడుగులు వేపించిన భారతరత్న పురస్కర గ్రహీత, మొట్టమొదటి మహిళ ప్రధాని ఇందిరి గాంధీ 38వ వర్ధంతి వేడుకలను సోమవారం మహముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పక్కల సడువలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు గద్దం రాజబాబు, కో-ఆప్షన్ సభ్యుడు నజీర్ ఖాన్, జాడీ ఓదేలు, జాటోత్ రాజు, మూడెత్తుల దినేష్, పుట్టల వెంకటేష్, కొండేటి ప్రభాకర్, మాడెం ప్రసాద్, కొండగోర్ల అశోక్, గుండాల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



# జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని సోమవారం కలెక్టర్ కార్యాలయం ముందు పలిమెల మండలం గుత్తికోయలు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కుడుదుల వెంకటేష్, పలిమెల మండల కన్వీనర్ కుమ్మరి బాబు ఆధ్వర్యంలో కలెక్టర్‌ను ప్రజావాణి కార్యక్రమంలో కలసి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత 15 ఏళ్ల నుండి గుత్తి కోయలు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, మండలానికి రెండు కిలో మీటర్ల దూరంలో నివాసం ఉంటున్న వారికి స్థిర నివాసం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రమేష్, భీమా, సుధాకర్, రాజయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగ విరమణ కార్మికులకు సన్మానం

కోల్‌బెల్ట్(భూపాలపల్లి), అక్టోబర్ 31, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5వ గనిలో ఉద్యోగ విరమణ చేసిన కారి ్మక కుటుంబాలను యాజమాన్యం ఘనంగా సన్మానించింది. గని ఆవరణలో సోమవారం జరిగిన కార్యక్రమంలో మామిడి శంకర్, గడప రాజకోమురయ్య, మిట్టపల్లి జీవరత్నం, పూనెం కృష్ణలను గని మేనేజర్ ఎండి జాకీర్‌హుస్సేన్ శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సేఫ్టీ ఆఫీసర్ రావూరి చంద్రశేఖర్, ఫిట్ ఇంజనీర్ శ్రీధర్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ మతీన్‌హుస్సేన్, ఫిట్ సెక్రటరీలు గాజె సాంబయ్య, దోర్నాల తిరుపతి పాల్గొన్నారు. అనంతరం విజిలెన్స్ వారోత్సవాలను పురస్కరించుకొని ఐక్యత కోసం ఉద్యోగులచే ప్రతిజ్ఞ చేశారు.

## కేటికే 5వ గనిలో ఏఐటియుసి సన్మానం

కోల్‌బెల్ట్(భూపాలపల్లి), అక్టోబర్ 31, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5వ గని ఆవరణలో సోమవారం పదవి విరమణ చేసిన కార్మిక కుటుంబాలను ఏఐటియుసి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పదవి విరమణ చేసిన రాజకోమురయ్య, పి కృష్ణ, జీవరత్నం, చంద్రయ్య, ఎం శంకర్‌లకు శాలువా కప్పి సన్మానం చేశారు. ఏఐటియుసి ఫిట్ కార్యదర్శి దోర్నాల తిరుపతి, నాయకులు ఆసిఫ్ పాష, కే నవీన్, జి తిరుపతి, టి శ్రీనివాస్, బి ప్రభాకర్, టి రమేష్, బి శ్రీనివాస్, ప్రేమ్‌కుమార్, వీరన్న, కుమారస్వామి, నర్సయ్య, సదయ్య పాల్గొన్నారు.

## ఘనంగా ఏఐటియుసి ఆవిర్భావ వేడుకలు

భూపాలపల్లి టౌన్, అక్టోబర్ 31, ప్రభాతవార్త



ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రేస్ (ఏఐటియుసి) 103వ ఆవిర్భావ దినోత్సవాలను పురస్కరిం చుకొని పట్టణంలోని కోమురయ్య భవన్‌లో పతావిష్కరణ చేశారు. ఈసందర్భంగా ఏఐటియుసి జిల్లా కార్యదర్శి క్యాతరాజు సతీష్ మాట్లాడుతూ దేశంలో కార్మిక వర్గ పోరాటలకు ప్రాతినిద్యం వహిస్తూ ఏర్పడిన మొట్టమొదటి కార్మిక సంఘం 1920లో ఏఐటియుసి ఆవిర్భవించిందని, లాలాలజపతిరాయ్, బాలగంగాధర్ తిలక్, జవహర్‌లాల్ నెహ్రూ, నేతాజి సుభాస్‌చంద్రబోస్ , వివి గిరి వంటి అనేక మంది స్వాతంత్ర్య సమరయోదులు నాయకత్వం వహించారని అన్నారు. కార్మిక వర్గం ఏర్పడిన నాటి నుండి అనేక పోరాట కార్యక్రమాలను చేపట్టి అనేక హక్కులను సాధించటం జరిగిందని అన్నారు. నాయకులు వెంకటేష్, శ్రీకాంత్, ప్రవీణ్, హైమద్, చంద్రయ్య, పాల్గొన్నారు.

## పశువులను గోసంరక్షణ కేంద్రాలకు తరలించాలి

భూపాలపల్లి టౌన్, అక్టోబర్ 31, ప్రభాతవార్త



పట్టణంలో రోడ్లపై విచ్చల విడిగా తిరుగుతూ ప్రజలు, వాహన దారులకు ఇబ్బందులు గురిచేస్తున్న ఆవులను పట్టి గోసంరక్షణ కేంద్రాలకు తరలించాలని పలువురు కౌన్సిలర్‌లు కోరారు. సోమవారం మున్సిపాలిటి పాలక వర్గ సమావేశం చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, కమీషనర్ పూజారి అవినాష్ అద్యక్షత నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్‌లు పట్టణంలో కుక్కల బెడద తీవ్రరూపం దాల్చిందని, వాటిని పట్టి దూర ప్రాంతాలకు తరలించాలని, అదే విధంగా ఆవులను పట్టి సంరక్షణ కేంద్రాలకు తరలించుటకు చర్యలు తీసుకోవాలని కోరారు. మిషన్ భగీరథ పనులు పట్టణంలో వేగవంతం చేయాలని, దోమల బెడద నివారణకు ఫాగింగ్ చేపట్టాలన్నారు. వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, మున్సిపల్ ఇంజనీర్ రోజారాణి, ఆర్ఐ వేల్పుల భాస్కర్ పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి

భూపాలపల్లి టౌన్, అక్టోబర్ 31, ప్రభాతవార్త

మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ 38వ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం వేడుకలు నిర్వహించారు. అదే విధంగా ఉక్కు మనిషి సర్ధార్ వల్లబాయ్ పటేల్ 147వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇరువురి చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మెంబర్ చల్లూరి మదు, నాయకులు వెంపటి భువనసుందర్, బుర్ర కోమురయ్య, పొనగంటి శ్రీనివాస్, కంచర్ల సదానందం, సారయ్య, రాజిరెడ్డి, ప్రసంగి, మహేష్ పాల్గొన్నారు.

## దేశ సమగ్రతను పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### -జిల్లా సంయుక్త కలెక్టర్ కూరాకుల స్వర్ణలత

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

దేశ సమగ్రత ఐక్యతను పెంపొందించుటకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా సంయుక్త కలెక్టర్ కూరాకుల స్వర్ణలత అన్నారు. భారతదేశ ప్రథమ హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని అక్టోబర్ 31న ప్రతి సంవత్సరం జాతీయ ఐక్యత దినోత్సవం జరుపుకుంటున్నట్లు తెలిపారు. జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా దేశ ఐకమత్యం సమగ్రత భద్రతను కాపాడటానికి సవయంగా పునరంకితమవుతామని దేశ అంతర్గత భద్రతను పటిష్ట పరచడానికి తమవంతు సహకారం అందిస్తామని సంయుక్త కలెక్టర్ కలెక్టరేట్ సిబ్బందిచే ప్రతిజ్ఞ చేపించారు.

## మగ్ధూం మొహినోద్దిన్ క్యాలెండర్ ఆవిష్కరణ

భూపాలపలి టౌన్, అక్టోబర్ 31, ప్రభాతవార్త

జన విజ్ఞాన వేదిక తెలంగాణ ఆద్వర్యంలో తయారు చేసిన ప్రముఖ కవి, స్వాతంత్ర్య సమరయోదుడు మగ్ధూం మొహినోద్దిన్ రాసిన కవితా సంపుటి క్యాలెండర్‌ను జిల్లా విద్యాశాఖాధికారి ఎం రాజేందర్ ఆవిష్కరించారు. విద్యార్దుల కోసం ప్రతి ఏటా జన విజ్ఞాన వేదిక ఆద్వర్యంలో పాఠశాల, మండల, జిల్లా, రాష్ట్ర స్దాయిలో సైన్స్ టాలెంట్ టెస్ట్‌లను నిర్వహించటం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాక్రిష ్ణ, జిల్లా సైన్స్ అధికారి బర్ల స్వామి, కరుణాకర్, కృష్ణమోహన్, వేల్పుల రాజు, బొట్ల సాంబయ్య పాల్గొన్నారు.



## బండి సంజయ్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి

భూపాలపల్లి టౌన్, అక్టోబర్ 31, ప్రభాతవార్త

ఉద్యోగ సంఘాలు అమ్ముడు పోయాయన్న బీజేపీ రాష్ట్ర అద్యక్షుడు బండి సంజయ్ వ్యాఖ్యలను నిరసిస్తూ సోమవారం భూపాలపల్లి తహసిల్దార్ కార్యాలయం ముందు టిఎన్‌జివో జయశంకర్ భూపాలపల్లి జేఏసి ఆద్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అద్యక్షుడు బూరుగు రవికుమార్ మాట్లాడుతూ బండి సంజయ్ టిఎన్‌జిఓ సంఘ నాయకులను నానా విధాలుగా అవమానించడాన్ని పూర్తిగా ఖండించారు. అమ్మడం కొనడం మాకు తెలియదు అని ఉద్యోగుల ఆత్మగౌరవం దెబ్బతినేలా పదే పదే అవమానించటం సరికాదని బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎండి ఇక్బాల్, టిఎన్‌జిఓ జిల్లా కోశాధికారి దశరధరామారావు, సత్యనారాయణ, వంశీకృష ్ణ, మహేందర్, సురేష్, రమేష్, భాస్కర్, శ్రవన్, సతీష్, కళ్యాణ్, శివ, ప్రవీణ్, విఆర్‌ఏ నాయకులు తరాల రమేష్, మల్యాల రాజు, ప్రదీప్, వైద్య శాఖ నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వృత్తి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

కోల్‌బెల్ట్(భూపాలపల్లి), అక్టోబర్ 31, ప్రభాతవార్త



సింగ రేణి ఆద్వర్యంలో నిర్వహించే వృత్తి శిక్షణ తరగతులను సద్విని యోగం చేసుకోవాలని భూపాలపల్లి ఏరియా జీఎం బళ్లారి శ్రీనివాసరావు, సేవా అద్యక్షురాలు బి మాదవి అన్నారు. పట్టణంలోని కృష్ణాకాలనీ సేవా భవన్‌లో వృత్తి శిక్షణ తరగతులను సోమవారం వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంకు పర్సనల్ మేనేజర్ అజ్మీర తుకారాం అద్యక్షత వహించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ మహిళలు వృత్తి శిక్షణ కోర్సులలో ట్రైనింగ్ పూర్తి చేసి ఆర్ధికంగా స్వావలంబన సాధించాలన్నారు. కృష్ణకాలనీలో టైలరింగ్, మగ్గం వర్క్, సుభాస్‌కాలనీలో టైలరింగ్, మగ్గం వర్క్, 1000 క్వార్టర్స్‌లో టైలరింగ్, మగ్గం వర్క్ లలో ఉచితంగా శిక్షణ ఇవ్వటం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఓటుజిఎం విజయప్రసాద్, లేడీస్‌క్లబ్ సెక్రటరి బి శ్యాంప్రసాద్, సేవా కార్యదర్శి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## దళిత బందును అమలు చేయాలి

భూపాలపల్లి టౌన్, అక్టోబర్ 31, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని 11 మండలాలకు దళిత బందును అమలు చేయాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం అదనపు కలెక్టర్ టిఎస్ దివాకరకు వినతి పత్రంను అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దళిత బందును ప్రజాప్రతినిధుల ద్వారా ఎంపిక చేయటం వలన నిజమైన పేదలకు అన్యాయం జరుగుతుందని, ఎస్సీ కార్పోరేషన్ ద్వారా నోటిఫికేషన్ విడుదల చేసి ఆయా మండలాలలో గ్రామసభలు నిర్వహించి పార్టీలకు సంబందం లేకుండా లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాలబేరి రాష్ట్ర కన్వీనర్ పీక కిరణ్, బుర్రి శివరాజ్, మోతే సాంబయ్య పాల్గొన్నారు.



## అమరవీరుల సంస్మరణ సభలను విజయవంతం చేయాలి

చెన్నారావుపేట, అక్టోబర్ 31, ప్రభాతవార్త

ఈనెల 1 నుండి 7 వరకు చేపట్టే అమరవీరుల సంస్మరణ సభలను విజయవంతం చేయాలని సిపిఐఎంఎల్ ప్రజాపంద చెన్నారావుపేట,



నెక్కొండ, సబ్‌డివిజన్ కార్యదర్శి అడ్డూరి రాజు అన్నారు. ఈ మేరకు మండలంలోని ఎల్లాయిగూడెం గ్రామంలో సోమవారం జరిగిన సమావేశంలో ఇందుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం ఎంతో మంది ఉద్యమాలు చేసి అమరులయ్యారన్నారు. వారి ఆత్మ శాంతి కోసం గ్రామ గ్రామాన ఈ వేడుకలు చేయాలన్నారు. అంతేగాక అమరవీరుల ఆశయ సాధన కోసం తమవంతు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జవహార్‌లాల్, అడ్డూరి మనోహర్, అల్లం నారాయణ, కత్తుల కొమురయ్య, లింగయ్య, వేణు పాల్గొన్నారు.

## ఘనంగా ఏఐటియుసి ఆవిర్భావ వేడుకలు

నర్సంపేట, అక్టోబర్ 31, ప్రభాతవార్త

ఏఐటియుసి 103వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నర్సంపేట సివిల్ సప్లయ్ హమాలీ కార్మికులు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా




విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు గుంపెల్లి మునీశ్వర్ పాల్గొని మాట్లాడుతూ ఏఐటియుసిని 1920వ సంవత్సరం అక్టోబర్ 31న ఎంతో మంది మహనీయులు తమ ప్రాణాలను పణంగా పెట్టి ఈ సంఘమును స్థాపించారన్నారన్నారు. ఏఐటియుసి 44 కార్మిక చట్టాలను సాధించిందన్నారు. ఈ సంఘం పల్లె నుంచి మొదులకొని డిల్లీ వరకు ఎన్నో కార్మిక సంఘాలను ఏర్పాటు చేసి కార్మికులను ఏకతాటిపైకి తీసుకొచ్చి అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టి.యాదగిరిబాబు, వెంకన్న, నాగేశ్వర్‌రావు, కే.మల్లయ్య, టి.కుమార్, సీహెచ్ రాజు, నాగులు, ఏ.రవి తదితరులు పాల్గొన్నారు.

## మేడపల్లి గ్రామంలో కేంద్ర సర్వీస్ బృందం పర్యటన

నల్లబెల్లి, అక్టోబర్ 31, ప్రభాతవార్త

మండలంలోని మేడపల్లి గ్రామంలో సోమవారం కేంద్ర సర్వీస్ బృందం పర్యటించారు. వీరికి స్థానిక ఎంపిడివో విజయ్‌కుమార్ మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్ సర్పంచ్ లావుడ్య తిరుపతి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సర్వీస్ బృందం సభ్యులు రాజేష్‌కుమార్, అభిషేక్ పన్వార్, అభిషేక్ కుమార్, భాస్కర్, నికెన్ సునిల్, మధూకర్‌లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాల అమలుపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ బృందం సోమవారం నుండి నవంబర్ ఐదో తేది వరకు ప్రజల భాగస్వామ్యంతో సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు పథకాలపై పరిశీలించడం జరుగుతుందని ఎంపిడిఓ పేర్కొన్నారు.



## చట్టాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

నల్లబెల్లి, అక్టోబర్ 31, ప్రభాతవార్త

భారత రాజ్యాంగం, చట్టాలపై ప్రజలు తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ దూలం మంజుల పేర్కొన్నారు. మండలంలోని



రాంపూర్ గ్రామంలో సోమవారం దళితకాలనిలో సర్పంచ్ చింతపట్ల సురేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన పౌరహక్కుల దినోత్సవానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న తహసీల్దార్ మాట్లాడుతూ హక్కులకు సంబంధించిన విషయాలను ప్రతి వ్యక్తి నేరుగా అధికారులను అడిగి తెలుసుకోవచ్చుని అదేవిధంగా అంటరాని తనం నిర్మూళనకు ప్రతి వ్యక్తి నడుం భిగించి ముందుకు రావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఆర్.పరమేష్, ఇజిఎస్ ఏపీవో వెంకటనారాయణ, ఆర్ఐ రాజేంద్రప్రసాద్, దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య, పాల్గొని పౌరహక్కుల దినోత్సవానికి సంబంధించిన చట్టాలను ప్రజలకు తెలియజేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

## కొండాపూర్‌లో సమైఖ్యత ప్రతిజ్ఞ

నల్లబెల్లి, అక్టోబర్ 31, ప్రభాతవార్త

మండలంలోని కొండాపూర్ గ్రామంలో స్థానిక సర్పంచ్ గూబ తిరుపతమ్మ అధ్యక్షతన సోమవారం జాతీయ సమైఖ్యత ప్రతిజ్ఞ కార్యక్రమం



చేపట్టారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి రజిత మాట్లాడుతూ దేశ ఐక్యమత్యం, సమగ్రత, భద్రతను కాపాడటానికి స్వయంగా అంఖితం అవుతామని ఈ నేపథ్యంలో ఈ సందేశాన్ని తోటి వారందరితో విస్తరింప చేయడానికి గట్టిగా మేమంరదం కృషి చేస్తామని సత్యనిష్టతో ప్రతిజ్ఞ చేసినట్లు ఆమె తెలిపారు. సర్దార్ వల్లబాయ్ పటేల్ దర్శనీకత చర్యల వల్ల లభ్యమైన నాదేశ ఏకీకరణ స్ఫూర్తితో ఈ ప్రతిజ్ఞ జరిగిందని ఆమె తెలిపారు. దేశ అంతర్గత భద్రతను పటిష్ట పరచడానికి స్వయం తోడ్పాటు అవసరమని సత్యనిష్టతో గ్రామస్తులు తీర్మాణం చేశారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మన్మోహన్‌రెడ్డి, టిఎలు నరేష్, వార్డు సభ్యులు గ్రామస్తులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మేకలగట్టు గ్రామంలో కార్డెన్‌సెర్చ్

రఘునాథపల్లి, అక్టోబరు 31, ప్రభాతవార్త:

మండలంలోని మేకలగట్టు గ్రామంలో సోమవారం వరంగల్ పోలీస్‌కమిషనర్ ఆదేశానుసారం స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీ రఘుచందర్ ఆధ్వర్యంలో కార్డెన్‌సెర్చ్ నిర్వహించారు. మేకలగట్టు గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి సర్పంచ్ గడ్డమీది సంధ్యారాణి అధ్యక్షత వహించగా ఏసీపీ రఘుచందర్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దని మద్యంసేవించి, హెల్మెట్ ధరించకుండా నెంబర్‌ప్లేట్లు లేకుండా వాహనాలు నడపరాదని, ఆన్‌లైన్ బ్యాంకింగ్ మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అపరిచిత వ్యక్తులపట్ల పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. అదేవిధంగా ప్రజలు 100 డయల్‌సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ భిక్షపతినాయక్, రఘునాథపల్లి, స్టేషన్‌ఘన్‌పూర్ సీఐలు ఆర్.సంతోష్, రాఘవేందర్, ఎస్ఐలు వీరేందర్, రఘుపతి, శ్రావణ్, ఏఎస్ఐలు పోలీస్‌సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## దేశాన్ని అభివృద్ధి బాటలో నడిపిన ఘనత ఇంధిరాగాంధికే దక్కుతుంది

గార్ల, అక్టోబర్31 ప్రభాతవార్త:

దేశంలో అన్నివర్గాల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలు అమలుచేసి



దేశాన్ని అభివృద్ధి బాటలో నడిపిన ఘనత మాజీప్రధాని ఇంధిరాగాంధికే దక్కుతుందని కాంగ్రేస్‌పార్టి మండల అద్యక్షులు ధనియాకుల రామారావు అన్నారు. దేశ మాజి ప్రధాని శ్రీమతి ఇంధిరాగాంధి వర్ధంతి సందర్భంగా సోమవారం మండల కాంగ్రేస్ పార్టి ఆద్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం రోడ్ నందుగల ఇంధిరాగాంధి విగ్రహానికి ఆయన ముల్కనూరు ఎంపిటిసి మాళోత్ వెంకట్‌లాల్, మండల వర్కింగ్ ప్రసిడెంట్ తాళ్ళపల్లి కృష్ణగౌడ్, మహిళా నాయకురాలు శంషాద్‌బేగం, లతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఆమే హయాంలో ప్రజలకు కూడు, గూడు గుడ్డ అందించాలనే లక్ష్యంగా అవాస్‌యోజన కింద నిరుపేదలకు ఇండ్లు నిర్మాణం చేపట్టారని, అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి నిరుపేదల అభివృద్ధికి ఎంతగానో కృషి చేసి వారి హృదయాల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయారని ఆమే చేసిన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి మాళోత్ వెంకట్‌లాల్, మండల వర్కింగ్ ప్రసిడెంట్ తాళ్ళపల్లి కృష్ణగౌడ్, స్త్రీశక్తి జాతీయ అవార్డు గ్రహిత, మహిళ నాయకురాలు శంషాద్‌బేగం, నాయకులు పల్లానర్సయ్య, మాళోత్ సురేష్, అరిపినేని సాంబయ్య, గోసు కోటేష్, కొప్పుల ఉపేందర్, నానిగౌడ్, ముషారప్, తదితరులున్నారు.

## మనగుడి ఆద్వర్యంలో పార్వతి కళ్యాణం హరికథ

గార్ల, అక్టోబర్31 ప్రభాతవార్త:

తిరుమల తిరుపతి దేవస్థానం హిందూధర్మ ప్రచార పరిషత్ మనగుడి ఆద్వర్యంలో కార్తికమాసోత్సవాలలో భాగంగా స్థానిక శ్రీభవాని సమేత రామలింగేశ్వరస్వామి ఆలయంలో పార్వతి కళ్యాణ హరికథ భక్తిశ్రద్దలతో ప్రారంభించారు. కార్తికమాసోత్సవాలలో భాగంగా శివాలయంలో ఆలయ అర్చకులు నంగునూరి ప్రవీన్‌కుమార్ శర్మ వేదమంత్రోత్సరణలతో పరమశివుడికి రుద్రాభిషేకం నిర్వహించారు. సాయం త్రం ఆలయం ఆవరణంలో కళ్యాణ మండపంలో కె.నాగమణి భాగవతారినిచే పార్వతి కళ్యాణం హరికథ భక్తులకు వినిపించారు. స్థానిక శివాలయంలో నవంబర్1 నుండి 7వతేది వరకు 7రోజుల పాటు సాయంత్రం 5గంటల నుండి సామూహిక శివస్థోత్ర పారాయణం, విష్ణుసహస్రనామ పారాయణం నిర్వహించబడునని అర్చకులు తెలిపారు. భక్తులు అదిక సంఖ్యలో పాల్గొని ఈకార్యక్రమాన్ని విజయవంతం చేసి స్వామివారి కృపకు ప్రాప్తులు కాగలరని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో అర్చకులు నంగునూరి ప్రవీణ్‌కుమార్ శర్మ, తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మమండలి ప్రచార సభ్యులు మాలోత్ రాములునాయక్, హరికథ మండలి సభ్యులు, భక్తులు, తదితరులున్నారు.



## జోడో యాత్రకు కాంగ్రెస్ నాయకులు

నెల్లికుదురు,అక్టోబర్ 31,ప్రభాతవార్త

భారతదేశ ప్రజల్లో జాతి,మతతత్వంతో విద్వేషాలు రెచ్చకొట్టుతూ పాలన సాగిన్తున్న బిజేపి విధానాలను ప్రజల్లోకి తీసెకెళ్తూ,యావత్తు భారత



ప్రజలను ఏకం చేయడానికి రాహుల్‌గాంధీ చేపట్టిన జోడో యాత్ర తెలంగాణలో జరుగుతున్న నేపద్యంలో రాహుల్‌వెంట పాదయాత్రలో పాల్గొనడానికి తరలివెళ్తున్నట్లు కాం గ్రేస్ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రేస్‌పార్టీ మండల అధికార ప్రతినిధి మౌనేందర్, దర్గాభవాణితండ సర్పంచ్ కైలా బిచ్యానాయక్,మాజీ వైస్ ఎంపిపి శంకర్‌నాయక్,నెల్లికుదురు మాజీ ఎంపిటీసి గుగులోతు నరేష్,వార్డు సభ్యులు పులి శ్రీనివాస్,ఎచ్ రంగస్వామి,వరిపెల్లి పూర్ణచందర్,రత్నపురం యాకయ్య,తొర్రూరు ఏఎంసీ మాజీ డైరెక్టర్ పులి నర్సయ్య,మౌలాన,ఎచ్ మల్లేష్,ఆకుల కోంరయ్య,వెంకటేశ్వర్లు,నగేష్,మంగిలాల్,రమేష్,కోల యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

### తూతూ మంత్రంగా మండలసభ సమావేశానికి అధికారుల గైరాజర్

నర్సింహులపేట,అక్టోబర్ 31,ప్రభాతవార్త

అధికారులు ఎల్లవేళల ప్రజల సమస్యల పరిష్కారం కోసం అందుబాటులో ఉండాలని ఎంపిపి టేకుల సుశీల యాదగిరిరెడ్డి అన్నారు.సోమవారం



మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల సర్వసభ్య సమావేశంలో మొదటగా వ్యవసాయ శాఖ తరుపున ఏఓ రామృష్ణ మాటాడుతూ...ప్రస్తుత వర్షాకాలం వరిధాన్యం కొనుగోలు చేయడానికి ప్రభుత్వ మద్దతు ధరతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేయడంతోపాటు అన్ని వసతులు కల్పించడం జరుగుతుందన్నారు.ఈ విషయంపై జడ్పిటీసి భూక్య సంగీత,సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు శంకర్ మాటాడుతూ...రైతులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఖాళీభస్తాలను అందుబాటులో ఉంచాలని సూచించారు.ప్రతి మూడు నెలలకోసారి ప్రజా సమస్యల పరిష్కారం కోసం అధికారులు,ప్రజాప్రతినిధులతో నిర్వహించాల్సిన మండల సభకు కేవలం పంచాయతీ కార్యదర్శులు,సర్పంచ్‌లు,ఎంపిటీసిలతోపాటు కేవలం వ్యవసాయశాఖ తరుపుర ఏఓ రామకృష్ణ మాత్రమే హాజరుకావడం,మిగితా శాఖల అధికారులేవ్వరు హజరుకాకపోవడంతో ప్రజలు ఆగ్రహాం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సత్యానారాయణరెడ్డి,అర్ఎస్ఎస్ మండల అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి,ఎంపిటీసి ఫోరం మండల అధ్యక్షులు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు బండి సంజయ్ క్షమాపన చెప్పాలి

మహా-బాద్ రూరల్,అక్టోబర్ 31,ప్రభాతవార్త



ఉద్యోగ సంఘాలు అమ్ముడుపోయాయని బిజేపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ చేసిన వాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని,తక్షణమే ఉద్యోగులకు బండి సంజయ్ క్షమాపన చెప్పాలని టిఎన్‌జిఓస్ జిల్లా అధ్యక్షులు వడ్డెబోయిన శ్రీనివాస్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. .అమ్మకం,కొనడం అనేది బిజేపి పార్టీ విధానం అన్నారు.కుల,మతాల పట్ల చిచ్చు పెట్టడం,దేశ ప్రజలను విభజించి పాలించడం బిజేపికి అలవాటన్నారు.బండి సంజయ్ ఉద్యోగ సంఘాల మీద చేసిన వాఖ్యలు ఉద్యోగులు మనోభావాలను దెబ్బతినేలా ఉన్నాయన్నారు.రాజకీయాలు వేరు,ఉద్యోగులు,ఉద్యోగ సంఘాలు వేరు అనే విషయాలను బండి సంజయ్ గుర్తించాలన్నారు.తెలంగాణ స్వరాష్ట్రం కోసం ఉద్యోగులు గీతాలు,జీవితాలను పనంగా పెట్టిన చరిత్ర ఉద్యోగులకు ఉందన్నారు.వెంటనే బండి సంజయ్ క్షమాపన చెప్పకపోతే అందోళనకు దిగుతామని హెచ్చరించారు.

## ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి

పెద్దవంగర,అక్టోబర్ 31,ప్రభాతవార్త



కాంగ్రేస్‌పార్టీ మండల అధ్యక్షులు ముద్దసాని సురేష్ ఆధ్వర్యంలో కాంగ్రేస్ శ్రేణులు సోమవారం ఘనంగా స్వర్గీయ భారత ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దుంపల శ్యామ్,వినోదు,రాజు తదితరులు పాల్గొన్నారు.

## బాధితురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం

నల్లబెల్లి, అక్టోబర్ 31, ప్రభాతవార్త

మండలంలోని మేడపల్లి గ్రామానికి చెందిన ఆకారపు సమ్మక్క ఇల్లు ఇటీవల గ్యాస్ సిలెండర్ పేలి సర్వం కోల్పోవడంతో ఆ బాధితురాలు కుటుంబానికి రుద్రగూడెం గ్రామానికి చెందిన వక్కల వెంకటేష్ 2000, హన్మకొండ పట్టణానికి చెందిన అజ్మీర కిరణ్ 1000, ఆర్మీ కానిస్టేబుల్ టీ.దేవేందర్ 1000, స్థానిక సర్పంచ్ లావుడ్య తిరుపతికి పంపించడంతో ఆ డబ్బులను బాదితురాలికి సర్పంచ్ సోమవారం అందజేశారు. ఆర్థిక సహాయం అందించిన వారిని సర్పంచ్ కృతజ్ఞతలు తెలియజేశారు.



## ఎంఆర్‌పిఎస్ యూత్ కమిటి ఎన్నిక

చెన్నారావుపేట, అక్టోబర్ 31, ప్రభాతవార్త

మండలంలోని జోజిపేట, నారాయణతండా గ్రామాల్లో ఎంఆర్‌పిఎస్ టిఎస్ నూతన యూత్ గ్రామ కమిటిని ఏర్పాటు చేశారు. జాతీయ అద్యక్షుడు మేడి పాపన్న, రాష్ట్ర అద్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ ఆదేశాల మేరకు మండల యూత్ అధ్యక్షుడు జంగిలి కిరణ్ ఆధ్వర్యంలో ఈ ఎన్నిక చేపట్టారు. అధ్యక్షుడిగా సింగారపు ప్రవీణ్, ప్రధాన కార్యదర్శిగా మొలుగూరి స్వామి, కోశాధికారిగా సింగారపు విజయ్‌కుమార్, ఉపాధ్యక్షులుగా అలువాల రాజు, గౌరవ అధ్యక్షులుగా బొక్కల భాలస్వామిలు ఎన్నికయ్యారు. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న నియోజకవర్గ ఇంచార్జి నర్మెట్ట యాదగిరి మాట్లాడుతూ యూత్ సభ్యులంతా ఐక్యతను చాటుకొని సమస్యల సాధన కోసం ఉద్యమించాలన్నారు. గ్రామస్థాయి నుండి ఎంఆర్‌పిఎస్‌ను భలోపేతం చేసేందుకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## గ్రామపంచాయతీలలో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి

నల్లబెల్లి, అక్టోబర్ 31, ప్రభాతవార్త

సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం ప్రతి గ్రామపంచాయతీలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సూచిక బోర్డులను ఏర్పాటు



చేయాలని సమాచార హక్కు రక్షణ చట్టం నల్లబెల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఎంపిడివో కార్యాలయానికి సీనియర్ అసిస్టెంట్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల డివిజన్ అధ్యక్షుడు అశోక్‌రావు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో సెక్షన్ 5(1,2) ప్రకారం పౌర సమాచార అధికారి, అప్పిలేట్ అధికారి, సహా అధికారి పేర్లతో పాటు ఫోన్ నెంబర్లను స్పష్టంగా ప్రజలకు కనపడే విధంగా ఏర్పాటు చేయాలని ఆయన పేర్కొన్నారు. సెక్షన్ 4(1,బి) ప్రకారం స్వచ్ఛందంగా వెల్లడించాల్సిన విషయాలు అందుబాటులో ఉండేవిధంగా సంబందిత అధికారులు చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం అందేవిధంగా ఈ సూచిక బోర్డులు ఉపయోగపడే విధంగా ప్రతి గ్రామపంచాయతిలో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రగుసాల నగేష్, కార్యదర్శి మేడిపల్లి సుధాకర్, యూత్ అధ్యక్షుడు అనుముల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## గీతాకార్మికుడి కుటుంబాన్ని పరామర్శించిన మోకుదెబ్బ నాయకులు

నర్సంపేట, అక్టోబర్ 31, ప్రభాతవార్త

నర్సంపేట మండలంలోని దాసరిపల్లి గ్రామానికి చెందిన వల్లాల సందయ్యగౌడ్ ఇటీవల తాడిచెట్టు ఎక్కుతుండగా ప్రమాధవశాత్తు కిందపడి అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ నేథ్యంలో ఆయన కుటుంబానికి గౌడ జన హక్కుల పోరాట సమితి మొకుదెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో దశ దిన కర్మ కార్యక్రమానికి వరంగల్ రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో దశ దిన కర్మకు కార్యక్రమానికి వరంగల్ జిల్లా, నర్సంపేట డివిజన్ స్థాయి నాయకులు హాజరైనారు. ఈ సందర్భంగా మృతుడు నందయ్యగౌడ్, చిత్రపటం వద్ద నివాళ్లర్పించారు. సంతాపం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించి 19వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు మద్దెల సాంబయ్యగౌడ్, నియోజకవర్గ ఇంచార్జి కందుల శ్రీనివాస్‌గౌడ్, జిల్లా కార్యదర్శి శీలం వీరన్నగౌడ్, జిల్లా గౌరవ సలహాదారులు గోపగాని వెంకటేశ్వర్లుగౌడ్, జిల్లా యువజన ఉపాధ్యక్షులు జూలూరి హరిప్రసాద్‌గౌడ్, దాసరిపల్లి గౌడ సంఘం అధ్యక్షుడు వల్లాల శేకరయ్య తదితరులు పాల్గొన్నారు.



## రాహుల్ యాత్రకు గూడూరు కాంగ్రెస్ నాయకులు

*గూడూరు, అక్టోబర్ 31, ప్రభాతవార్త*

ఎఐసిసి నేత రాహుల్‌గాంధీ నిర్వహిస్తున్న భారత్‌జోడో యాత్రకు



మద్దతుగా గూడూరు మండలం నుండి కూడా కాంగ్రెస్ నాయకులు తరలివెళ్లారు. దేశ వ్యాప్తంగా రాహుల్‌గాంధీ చేపట్టిన ఈ యాత్ర తెలంగాణా జిల్లాల్లో కూడా కొనసాగుతున్న క్రమంలో టిపిసిసి పిలుపు మేరకు ఆయనతో కలిసి నడిచేందుకు మండలం నుండి కాంగ్రెస్ నాయకులు ఆదివారం హైదరాబాద్ తరలి వెళ్లారు. గూడూరు నుండి కాంగ్రెస్ నాయకులు, ముఖ్య కార్యకర్తలతో తరలి వెళ్లిన బస్సులను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నూనాత్ రమేష్‌నాయక్, మండల అధ్యక్షుడు కత్తి స్వామిలు జెండా ఊపి ప్రారంభించారు. హైదరాబాద్‌కు తరలి వెళ్లిన వారిలో పట్టణ, మండల నాయకులు పలువురు ఉన్నారు.

## శివాలంయలో అన్న ప్రసాద పూజలు

*గూడూరు, అక్టోబర్ 31, ప్రభాతవార్త*

పవిత్ర కార్తీక మాసపు తొలి సోమావారం నాడు గూడూరు సనాతన శివాలయం భక్తులతో కిటకిటలాడింది. శివుడి ప్రీతిపాత్రమైన దినంగా



చెప్పుకునే సోమవారం రోజును శివ భక్తులు కూడా అతి పవిత్రంగా భావిస్తారు. అందులో కారీ ్తకమాసపు సోమవారమంటే ఆ ప్రాధాన్యతే వేరుగా ఉంటుంది. కార్తీకమాసారంభం నుండి గూడూరు శివాలయంలో నిత్య పూజలు, అభిషేకాలు, వేకువ జామునే పంచహారతులను నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం ఉదయం నుండే శివాలయానికి తరలి వెళ్లిన భక్తులు పార్వతీపరమేశ్వరులను దర్శించుకొని శివలింగానికి అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం గర్భగుడిలోని శివలింగాన్ని అన్న ప్రసాదంతో అలంకరించి ప్రత్యేక పూజలు జరిపారు. అంతకుముందు ఆకాశ దీపాన్ని అర్చకులు ఆవిష్కరించారు.

## కార్మికచట్టాల పరిరక్షణకు ఉద్యమించాలి

*కేసముద్రం, అక్టోబర్ 31, ప్రభాతవార్త*

కార్మిక చట్టాల పరిరక్షణ కొరకు ఉద్యమించాలని ఎఐటియూసి జిల్లా ఉపాధ్యక్షుడు మండ భాస్కర్ అన్నారు. ఏఐటియూసి 102వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆ సంఘం ఆధ్వర్యంలో సోమవారం జెండా ఆవిష్కరణ జరిపారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ 1920లో ఆవిర్భవించిన ఎఐటియుసి దేశంలోనే మొట్టమొదటి కార్మికసంఘంగా నిలిచిందన్నారు. ఎనిమిది గంటల పని దినాలను సాధించిన ఘనత తమ సంఘానిదేనన్నారు. అనేక పోరాటాలు, త్యాగాల నేపథ్యంలో కార్మిక చట్టాలు ఏర్పడ్డాయని, కాగా నేడు కార్మికుల శ్రమదోపిడి చేసే విధంగా, కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా ఉండే విధంగా కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను సవరిస్తున్నదన్నారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయడంలో కేంద్ర, రా ష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరంచేసేందుకు జరుగుతున్న కుట్రలను తిప్పికొట్టాలన్నారు. కార్మికుల హక్కులు, చట్టాల పరిరక్షణ కొరకు సమరశీల పోరాటాలు చేయలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు వడ్డెబోయిన లక్ష్మీనర్సయ్య, భూక్య వీరన్న, నరముల యాకయ్య, శ్రీను, మౌలానా, చంద్రయ్య, ఉప్పలయ్య, రవి, వెంకన్న, హుసేన్ పాల్గొన్నారు.



## ప్రభుత్వ గిరిజన సంక్షేమ స్కూల్, హాస్టల్ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి

*కొత్తగూడ, అక్టోబర్ 31, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గిరిజన సంక్షేమ స్కూల్స్, హాస్టళ్లలో పనిచేస్తున్న డేలివేజ్ వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని



సిపిఐ(ఎంఎల్) న్యూడెమాక్రసీ కొత్తగూడ, గంగారం, గూడురు సబ్ డివిజన్ కమిటి వారిక సంఘీభావాన్ని ప్రకటించింది. ఈ సందర్భంగా సిపిఐ(ఎం ఎల్) న్యూడెమాక్రసీ పార్టీ జిల్లా నాయకులు బూర్క వెంకటయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ హాస్టల్స్, ఆశ్రమ పాఠశాలల్లో గత 30 సంవత్సరాల నుండి డేలివేజ్ వర్కర్లు పని చేస్తున్నారని నేటి వరకు ప్రభుత్వం వారి సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కార్మిక చట్టాలు కనీసం వేతన చట్టాన్ని పాటించకుండా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. న్యాయమైన సమస్యలను పరిష్కరించి పేస్కేల్ అందించి 30 శాతం పీఆర్సీని వర్తింప చేయాలని, ప్రతి నెల ఐదు లోపు జీతాలు చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇ.శ్రీశైలం, యుగేందర్, మంగన్న, పి.వెంకన్న, నారాయణరెడ్డి, లక్ష్మయ్య, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## పటిష్టంగా బోధన చేపట్టాలి

*కొత్తగూడ, అక్టోబర్ 31, ప్రభాతవార్త*

ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో అమలు చేస్తున్న తొలిమెట్టు



కార్యక్రమంలో భాగంగా అక్టోబర్‌కు సంబంధించిన కొత్తగూడ గంగారం మండల స్థాయి సమీక్షా సమావేశం యూపిఎస్ కొత్తగూడ పాఠశాలలో సోమవారం నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంఇవో శ్రీదేవి మాట్లాడుతూ పాఠశాల్లో 1నుంచి ఐదు తరగతుల విద్యార్థులకు కనీస సామార్థ్యాములు మెరుగు పరచాలన్నారు. ప్రతి నెల పాఠశాలలను మండల స్థాయి అధికారులు పర్యవేక్షణ చేస్తారని తెలిపారు. పటిష్టమైన ప్రణాళికతో బోధించడం వల్ల విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను సాధించగలరని తొలిమెట్టు మండల నోడల్ అధికారి లక్ష్మీనారాయణ తెలిపారు. ప్రతి నెల పిల్లల ప్రగతిని రికార్డు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ నోడల్ అధికారులు వెంట్రాజం, భాస్కర్, నాగరత్నం, మస్తాన్, ఎస్ఆర్‌పి బొమ్మెర రమేష్, ఎమ్ఆర్‌పి నీలం రమేష్, పూనెం రాంచందర్, ఈసం అమర్నాథ్, సిఆర్‌పిలు పాల్గొన్నారు.




## బిహార్‌లో ఎంసిపిఐయు జాతీయ మహాసభలు

*కేసముద్రం, అక్టోబర్ 31, ప్రభాతవార్త*

బిహార్ రాష్ట్రంలోని ముజాఫర్పూర్ పట్టణంలో ఈనెల 12 నుండి మూడు రోజుల పాటు ఎంసిపిఐయు నాల్గవ జాతీయ మహాసభలు నిర్వహిస్తున్నట్లు



ఆ పార్టీ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న తెలిపారు. ఈమేరకు కేసముద్రంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో జాతీయ మహాసభల కరపత్రాలను ఆ పార్టీ నాయకులు ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ 1984లో వరంగల్ కేంద్రంగో ఏర్పడిన ఎంసిపిఐ ఆ తర్వాత వివిధ రాష్ట్రాల నుండి వామపక్ష కమ్యూనిస్టు సమాజిక సంస్థల నాయకులు ఈ పార్టీలో విలీనం కావడంతో 2006లో ఎంసిపిఐయుగా దేశ వ్యాప్త నిర్మాణం జరిగిందన్నారు. దేశంలో వామపక్ష ఐక్య సంఘటన కోసం, సామాజిక న్యాయం కోసం జమిలి పోరాటాల పాత్ర అత్యంత కీలకమైందని ఎంసిపిఐయు పని చేస్తున్నదన్నారు. ఈ జాతీయ మహా సభలకు 14 రాష్ట్రాల నుండి 400 మంది ప్రతినిధులు హాజరు కానున్నారని, తెలంగాణా నుండి కూడా తరలివెళ్లి మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐకెఎఫ్‌రాష్ట్ర కమిటి సభ్యుడు జాటోతు బిచ్చానాయక్, అనుమాల రమేష్, బాషబోయిన మల్లయ్య, ధాన్యానాయక్, బిచ్చనాయక్, వెంకన్న పాల్గొన్నారు.

## మత్స్యకార్మికులకు లబ్ది చేకూరుస్తున్న ప్రభుత్వం

*కేసముద్రం, అక్టోబర్ 31, ప్రభాతవార్త*

ఉచితంగా చేపపిల్లలను పంపిణి చేయడం ద్వారా ప్రభుత్వం మత్స్యకార్మికులకు లబ్దిని చేకూరుస్తున్నదని ఉప్పరపల్లి మత్స్య కార్మిక సంఘం అధ్యక్షుడు ఎలబోయిన భద్రయ్య అన్నారు. మండలంలోని ఉప్పరపల్లి ఊర చెరువులో ప్రభుత్వం అందజేసిన చేపపిల్లను ఆయన చేతుల మీదుగా చెరువులో వదిలారు. ఈ సందర్భంగా భద్రయ్య మాట్లాడుతూ తమ గ్రామ చెరువులో వేసేందుకు 1.12 లక్షల చేప పిల్లలను ప్రభుత్వం అందజేసిందన్నారు. ఈ సందర్భంగా మత్స్యకార్మికులు సిఎం కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎల్లబోయిన సారయ్య, సంఘ కార్యదర్శి అనిల్‌కుమార్, వీరయ్య, రాములు, స్వామి, విజేందర్, రాజు, పిచ్చయ్య, వీరభద్రం, శ్రీనివాస్, సారయ్య పాల్గొన్నారు.



# సోమన్న ఆలయంలో కలెక్టర్ శివలింగయ్య ప్రత్యేకపూజలు



**పాలకుర్తి, అక్టోబరు 31, ప్రభాతవార్త:** శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో సోమవారం జనగామ జిల్లా కలెక్టర్ శివలింగయ్య ప్రత్యేకపూజలు నిర్వహించారు. కార్తీకమాసం మొదటిరోజు మండలకేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన స్వయంభూ శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో కార్తీకమాసం సందర్భంగా ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి భక్తులు అధికసంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు.

# సింగరేణి ఆద్వర్యంలో రన్ ఫర్ యూనిటి

**కోల్‌బెల్ట్(భూపాలపల్లి), అక్టోబర్ 31, ప్రభాతవార్త**

భారత్ కి ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా భూపాలపల్లి ఏరియా సింగరేణి యాజమాన్యం రాష్ట్రీయ ఏకతా దివస్ (సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతి)ని పురస్కరించుకొని రన్ ఫర్ యూనిటి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధిగా ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు హాజరై జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ దేశ ఉక్కు మనిషిగా పేరు పొందిన సర్దార్ వల్లబాయ్ పటేల్ స్వాతంత్ర్యం నాటికి విడివిడిగా ఉన్న భారత సంస్థానాలను ఇండియన్ యూనియన్‌లోకి తీసుకురావటానికి చాలా కృషి చేశారని అన్నారు. దేశ సమైక్యత పట్ల చాలా దుర దృష్టి గల పటేల్ అని అన్నారు. జీఎం కార్యాలయం సిబ్బంది, సింగరేణి పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం విజిలెన్స్ వారోత్సవాలను పురస్కరించుకొని విజిలెన్స్ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజిఎం విజయప్రసాద్, ఏజిఎం జోతి, రామలింగం, అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం, అధికారులు రాజగోపాల్, శివకేశవరావు, శ్రీనివాసకుమార్, రజనీకుమారి, శ్యాంప్రసాద్, జి రాజు, క్రాంతికుమార్, ఎండి షరీఫ్ పాల్గొన్నారు.




# కలెక్టరేట్‌లో జాతీయ ఐక్యత ప్రతిజ్ఞ



**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:** సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతి సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతి సందర్భంగా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు జాతీయ సమైక్యత దినోత్సవంను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్, అధికారులు, సిబ్బందిచే జాతీయ ఐక్యత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశపు ఉక్కు మనిషిగా సర్దార్ వల్లబాయ్ పటేల్ పేరుగాంచారని, ఆయన పుట్టిన రోజు జాతీయ ఐక్యత దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భారత తొలి ఉపప్రధాని, తొలిహోంమంత్రిగా దేశాన్ని ఐక్యంగా తీర్చిదిద్ది మనలో సమైఖ్య స్ఫూర్తి నింపిన వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు జేసి సంధ్యారాణి, బీఆర్‌వో వాసుచంద్ర, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిఎంఆర్ఎం ట్రస్ట్‌కు జాతీయ అవార్డు




**భూపాలపల్లి టౌన్, అక్టోబర్ 31, ప్రభాతవార్త**

జిఎంఆర్ఎం ట్రస్ట్‌కు జాతీయ సేవా రత ్న అవార్డు దక్కింది. భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అద్యక్షురాలు గండ్ర జ్యోతి ఆద్వర్యంలో నడుస్తున్న జిఎంఆర్ఎం ట్రస్ట్‌కు బహుజన సాహితి అకాడమి సేవా రత్న అవార్డును ట్రస్ట్ జనరల్ సెక్రటరి గండ్ర గౌతమ్‌రెడ్డికి ప్రకటించింది. ఈ సందర్భంగా బహుజన సాహితి అకాడమి జాతీయ అద్యక్షుడు నల్ల రాధాక్రిష్ణ మాట్లాడుతూ జిఎంఆర్ఎం ట్రస్ట్ సామాజిక సేవా దృక్పదంతో పేద విద్యార్థులకు పలు రకాల ఉచిత కోచింగ్‌ను నిర్వహించటంతో పాటు వారికి ఉద్యోగ అవకాశాలను కల్పించటం జరిగిందని అన్నారు. క్రీడలను ప్రోత్సహించటం, అంగవైకల్యం కలిగిన వారికి వీల్ చైర్స్‌ను ఉచితంగా పంపిణీ చేయటం, పేద విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, స ్టడీ మెటేరియల్ అందజేయటం వంటి అనేక కార్యక్రమాలను చేపట్టినందున ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు ప్రకటించారు. కాగా ఎంపిక పత్రంను హైదరాబాద్‌లో బుర్ర రమేష్ అందుకున్నారు. కాగా నవంబర్ 13న డిల్లీలో జరిగే కార్యక్రమంలో అవార్డును ప్రధానం చేయటం జరుగుతుందని వెల్లడించారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి సుబ్రమణ్యం, ఎంఎం గౌతమ్, బత్తుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య అధికారులను ఆదేశించారు. సోమవారం జనగామ కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య నిర్వహించారు.

వివిధ సమస్యలపై వచ్చిన ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈసందర్భంగా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య మాట్లాడుతూ ప్రజావాణి ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిశీలించి ప్రజలకు వెంటనే సేవలు అందించాలన్నారు. సోమవారం నాడు జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో 44దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్, ఆర్డీవో మధుమోహన్, జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జఫర్‌గడ్ పెద్దచెరువుకు మహర్దశ

## సందర్శించిన రాష్ట్రనీటిపారుదల శాఖ అధికారులు



**జఫర్‌గడ్, అక్టోబరు 31, ప్రభాతవార్త:**

జఫర్‌గడ్ మండలంలోని పెద్దచెరువును రాష్ట్ర నీటిపారుదల శాఖ అధికారులు సోమవారం సందర్శించారు. ఈసందర్భంగా చెరువుకు ఆయకట్టు ఎన్ని ఎకరాలు సాగుతుందో రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ నీటిపారుదల శాఖ ఓఎస్‌డీ మురళీధర్‌రావు మాట్లాడుతూ గతంలో ఉప్పుగల్లు రిజర్వాయర్ నుంచి కెనాల్ కాలువలు జఫర్‌గడ్ చెరువుకు పైనుంచి నీళ్లు పాలకుర్తి రిజర్వాయర్ వెళ్లేదని, కానీ ఇప్పుడు పెద్ద చెరువును నీళ్ల ఇవ్వబడుతుందని నిత్యం నిండుకుండలా ఉంటుందని చెరువు నిండిన తరువాతనే కాలువల ద్వారా రిజర్వాయర్లకు నీళ్ల వెళ్లడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం ఇట్టి చెరువుకోసం నిధులు సైతం మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. వివరాలు తెలుసుకునేందుకు చెరువు అధికారులతో కలిసి సందర్శించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ అధికారులు ఈఈ జయప్రకాష్, డీఈ వెంకటలక్ష్మీ, సుధాకర్‌రెడ్డి, సర్పంచ్‌లు పొన్నాల జ్యోతి, నాగరాజు, అశోక్, రైతులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి: కలెక్టర్

**ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:**

ప్రజా వినతులకు ప్రాధాన్యతనిచ్చి సత్వరమే పరిష్కరించవల్సిందిగా జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్ ఏజేసీ సంధ్యారాణితో కలిసి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. ప్రధానంగా రెవిన్యూ, మున్సిపాలిటి, ఎస్సీ కార్పోరేషన్ మొత్తం 71 దరఖాస్తులు వచ్చాయని, దరఖాస్తులను ఆయాశాఖాధికారులకు అందజేస్తూ త్వరతగతిన సమస్యలు పరిష్కరించవల్సిందిగా కలెక్టర్ అధికారులకు సూచించారు.

# ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి**

జిల్లాలోని ప్రజలు వివిధ సమస్యలపై సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావానీ కార్యక్రమంలో బాగంగా జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుండి 38 దరఖాస్తులను స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించాలని కోరుతూ సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి సంబంధిత అధికారులకు సమస్యను వెంటనే పరిష్కరించే విధంగా కృషి చేయాలన్నారు. దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచరాదని, దరఖాస్తు తరిస్కరణకు గురైన సందర్భంలో పూర్తి వివరాలు సంబంధిత అభ్యర్థికి వెల్లడించాలని తెలియజేశారు.

# అక్రమగా ఇచ్చిన ఇంటి నంబర్ తొలగించాలి

**హన్మకొండ అక్టోబర్ 31ప్రభాతవార్త:**

గ్రేటర్ వరంగల్ శాయంపేట శివారులోని హంటర్ రోడ్డు సిటిజన్స్ క్లబ్ ప్రక్కన ఉన్న సర్వేనంబర్ 125సిలో గ్రేటర్‌వరంగల్ ముప్సిపల్ కార్పోరేషన్ వారు ఇచ్చిన అక్రమ ఇంటినంబర్ తొలగించాలని సంబూరి చారుమతి సోమవారం ప్రధాన కార్యాలయంలో గ్రీవెన్ సెల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. అధికారులను తప్పుదారి పట్టిచ్చి తీసుకున్న ఇంటి నెం 23.6.19415ను రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇంటికి సంబంధించిన ధ్రువ ప్రతాలు అందజేసి విచారణ జరిపి తమకు న్యాయంచేయాలని కోరారు.